10-30 a. m. శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పే టప్పుడు– ఒక దృక్పథం నుండి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అక్కడ వర్కర్స్ పనిచేస్తుంటే– రమణయ్య అనే లీడర్ వారిదగ్గరకు వెళ్ళి మాట్లాడుతుంటే-అతనిపై ఫిర్యాదు చేశారు. అతడు ఇనిస్టిగేట్ చేస్తున్నాడు అనేదానిమీద– 151 క్రింద ప్రివెంటివ్‌గా అరెస్ట్ చేశారు. అసలు ఇది వర్కర్స్‌కు కంట్రాక్టర్స్‌కు సంబంధించిన విషయము. ఇది పోలీసుకు సంబంధించిన విషయంకాదు. కాని అతడిని ఎందుకు అరెస్ట్ చేశారు? అరెస్ట్ చేసిన తర్వాత అతడిని స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. తమ లీడర్‌ను తీసుకువెళ్ళారనే ఉద్దేశ్యంతో 300, 400 మంది కార్మికులు– అడగడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు. అపుడు వారిమీద లాఠీచార్జి జరిగింది. అసలు కంట్రాక్టర్స్‌ను ప్రొటెక్ట్ చేసే మనస్తత్వంతో పోలీసు పనిచేస్తున్నారు తప్ప– అసలు ఇది పోలీసుకు సంబంధించిన విషయం కాదు. కాల్పులు జరిగిన తర్వాత యీ కథంతా అల్లటం మొదలుపెట్టారు "విల్లంబులతో, యీటెలతో, బల్లెములతో పోలీసు స్టేషన్‌మీద దాడి చేశారు–" అని చెప్పి, యీ పదజాలం అంతా ఉపయోగించి– కంట్రాక్టర్స్‌ను సపోర్ట్ చేయటానికి అసలు విషయాన్ని మభ్యపెట్టటానికి చెప్పే విషయాలుతప్ప మరొకటి కాదు. ఈ యాంగిల్‌తో ఆలోచించి– ఆఫీసర్స్ వ్రాసిన సమాధానం చెప్పకుండా ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన సమాధానం చెప్పాలని నేను మనవిచేస్తున్నాను.

Sri J. Vengala Rao:—Sir, on 1st March 1975, the Executive Engineer, Dam Division Donkarai, complained to the Sub-Inspector of Police Donkarai at about 2–30 p. m., stating that one V. V. Ramanayya, a dismissed employee who is taking trail in a case under 107 Cr. P. C. (security proceedings) has been threatening and instigating the workers at 281 Block, asking them to stop the work, under the Sub-contractors. and that if they did not stop they would be assaulted.

The Sub-Inspector proceeded to the spot along with the Station Writer H.C. at 3 p. m. and noticed Ramanayya threatening the workers. He arrested him u/s 115 and took him to the Police Station. After registering a case, the accused was being taken for the remand, when one of his associates went to the work place and informed that Ramanayya has been arrested by Police and was being taken for remand.

On hearing this, about 200 male workers and about 60–62 women workers, came to the Police Station taking with them stones and chilly powder.

One of the Police Constables alerted the Sub-Inspector that a large number of workers were coming in order to rescue Ramanayya. The Sub-Inspector called back the Armed Reserve from the Dam site and

kept them at the Police Station in readiness to meet the threat of the workers. The mob reached the Police Station and breaking the bamboo fencing forcibly took away Ramanayya out of the Police Station.

After going back, Ramanayya again instigated Jawalas to attack and kill Police. The Sub-Inspector persuaded the mob not to take law in their hands. But the mob indulged in stone throwing, resulting in the bleeding injury to the Sub-Inspector on head. Seeing that the situation was going out of control, the S. I. ordered lathi charge, which proved ineffective. Then the S. I. opened fire from his revolver, and the Police party also fired in all 12 rounds. As a result of which the following persons died:

1. Ramanayya
2. Appala Konda
3. Rachot Laxman Dass
4. Smt. Buramma

Seven persons were injured in the firing, were admitted in Hospital Kakinada. Out of this six persons are out of danger, while the condition of one person is being watched.

Inquest on the dead bodies was held by the Taluk Magistrate, Yellavaram and they were sent for post-mortem under heavy escort. The situation is under control and peaceful.

A Magesterial enquiry has been ordered by the Collector, and the Enquiry will be held by the S. D. O.

నేను పవర్ మంత్రిగారిని వెళ్లి అక్కడ పరిస్థితులు, లేబర్ విషయాలు చూడమని చెబుతున్నాను. వారు కూడ వెడతారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి రిపోర్ట్‌లో ఒక ఆర్టిఫిషియాలిటీ కనబడుతున్నది. వర్కర్స్‌ను వెళ్లి ట్రెటన్ చేస్తున్నా రని చెప్పారు. ట్రెటన్ చేసేటట్లయితే— This was a matter between the workers and this man. ఆయన ట్రెటన్ చేసే మనిషి అయినట్లయితే— ఆయనను పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లగానే 200 మంది పోలీసు స్టేషన్‌కు వెళ్లి రెస్క్యూ చేయవలసిన అవసరం ఏమి ఉంది. మంత్రిగారి స్టేటుమెంట్‌లో ఆర్టిఫిషియాలిటీ కనిపిస్తున్నది. అక్కడ షీల్డ్ చేయటానికి చేస్తున్న రిపోర్ట్‌గా ఉంది.

శ్రీ జె. వెంగళరావు :—మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వేశాము. రుజువు అవుతుంది. మంత్రిగారిని రేపో ఎల్లుండో వెళ్లి స్వయంగా చూడమని చెబుతాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ముఖ్యమంత్రిగారు చెప్పినదానిలో ఒకటి అర్థం అవుతున్నది. రమణయ్యను జనం వెళ్లి బయటకు తీసుకువెళ్లారు. తీసుకురానివ్వకముందే ఏదన్నా అబ్‌స్ట్రక్ట్ చేశారు, కాల్చినారు అంటే ఏమైనా అర్థం ఉందిగాని— అసలు అతడిని బయటకు తీసుకుపోయినప్పుడు పోలీసువారు ఊరుకొన్నారు. తీసుకొని బయటకు పోయిన తర్వాత మళ్లీ వీరు కొట్టటానికి వస్తే అప్పుడు చంపినాము అని చెబుతున్నారు.

అతడినే డైరక్ట్‌గా చూసి కాల్చటం అన్నది ఇక్కడ స్పష్టంగా కనబడుతున్నది. కన్‌కార్టెడ్ విషయం ఒకటి పరిశీలించాలి. జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేయాలి అని చెబుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—మెజిస్ట్రేట్ ఎంక్వయిరీకి ఆర్డర్ చేశాము. అది వచ్చిన తర్వాత చెబుతాను.

40 a. m. శ్రీమతి జె. ఈశ్వరిబాయి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఒక సమయంలో లీడర్‌ను పట్టుకొని పోయారని, ఒకసారి మాబ్ పోలీస్ స్టేషన్‌పైన పోయిందని అన్నారు. పోలీసుకు ఫైరింగ్ చేసే ఆర్డర్స్ ఎవరు యిచ్చారు? మేజిస్ట్రేట్ యిచ్చారా? ఎవరి ఆర్డర్ పైన పైరింగ్ చేశారు? అందులో ఒక స్త్రీ కూడ మరణించింది. పైరింగ్ చేస్తే ఎక్కడ చేయారి? కాళ్లపైననో ఎక్కడో ఫైరింగ్ చేయాలిగాని, మనుష్యుల ప్రాణాలు ఎట్లా లీసుకుంటుందా?

శ్రీ జె. వెంగళరావు :—సెల్ఫ్ డిఫెన్స్‌లో సబ్ యిన్‌స్పెక్టరు ఫైరింగ్ ఆర్డర్ యిచ్చాడు. మేజిస్టీరియల్ ఎంక్వయిరీలో యివన్నీ కూడ ఎగ్జామిన్ చేస్తారు.

Smt. J. Eswari Bai:—Can the Sub-Inspector give orders to fire and kill people?

Mr. Speaker: —The hon. Member started with a point of order, and ended with a question which was answered. There is no point of order.

re : —Police raid on Hata Govinda Bavaji Ashram, Kakinada.

శ్రీ జె. వెంగళరావు :—ఇది ఎప్పుడో 1973 సంవత్సరంలో జరిగింది. చిన్న యాక్సిడెంట్. యోగిగారి ఆశ్రమంలో ఒక ఫోటో పగిలిపోయింది. దానిని కూడ రూల్ 341 క్రింద యిస్తే ఎట్లా?

శ్రీ సి. వి. కె. రావు:—1973 సంవత్సరంలో పోలీసులు హాట గోవింద బావాజీగారి ఆశ్రమం మీదపడ్డారు అక్కడ వారికి ప్రాణ నష్టం. నిత్య భయంత ఉన్నారు. పోలీసుల భీభత్సంవల్ల భయంతో ఉన్నారు. పదే పదే బెదరిస్తూ ఉన్నారు. ఈ విషయం యిప్పుడు కాదు. ఇంతకుముందు 1973 సంవత్సరంలో మీక నేను ఉత్తరం పంపించినాను. ఆ ఉత్తరానికి సమాధానం లేనే లేదు.

శ్రీ జె. వెంగళరావు:—జరిగినప్పుడు మీరు లేరు నేను లేను అడ్వయిజ గవర్నమెంట్ యున్నది. నాకు ఎప్పుడు ఉత్తరం వ్రాశారు?

శ్రీ సి. వి. కె. రావు:—అప్పుడు లేరు అప్పుడు నేను ఉత్తరం వ్రాశాన వారు వ్రాసిన ఉత్తరాన్ని పురస్కరించుకొని మీకు కవరింగ్ లెటర్‌తో చీఫ్ మినిస్టర్ గారికి వ్రాశాను. సమాధానం యివ్వలేదు. ఇప్పుడు కూడ వారు యిచ్చిన వుత్తరం కా

వేను యిచ్చాను. అది ఆశ్రమం గతా? రాజకీయ వ్యతిరేక సంస్థ కాదు. దానిమీద పోలీసుల దాడులు జరగకుండా, దానిని హరాస్ చేయకుండా చూడమని కోరడానికే ఆ ఉత్తరం. ముఖ్య మంత్రిగారు రక్షణ కల్పిస్తారా లేదా అని అడిగాను. ఎప్పుడో జరిగిపోయింది. చిన్నవి లెక్కలేదు, పెద్దవి లెక్కలేదు. వాళ్లలో వాళ్లు కొట్టుకున్నా లెక్క లేదు. పై వాళ్లు ఎప్పుడు ఎవరిని కొట్టినప్పటికి రక్షణ ఆడగడానికి కూడ మేము నోచుకోలేదన్నమాట. అందుచేత రక్షణ కల్పించమని ముఖ్య మంత్రిగారిని కోరుతూ ఉత్తరం వ్రాశాను. వారికి రక్షణ కల్పిస్తూ చెపితే ఆ మనిషికి ఉపద్రవం కుగుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—ఇదివరకే రక్షణ కల్పించారు. పోలీసులు వెళ్లారు. సెటిల్ అయిపోయింది వారంతా రాజీపడ్డారు. మనమిద్దరమే రాజీపడాలి. అది అయిపోయింది.

శ్రీ సి. వి. కె. రావు:—రాజీ పడలేదు. That is a false thing.

శ్రీ జె. వెంగళరావు:—ఫోటో ఏదో పగిలిపోయింది. రోకర్‌గా కాంప్రమైజ్ చేశారు.

శ్రీ సి. వి. కె. రావు:—ఆశ్రమమునకు సంబందించిన మనిషి వచ్చి harassment ఉన్నదని చెప్పాడు. ఆ ఉత్తరం అందజేశాను.

re :—Forcible collections for Bharatiya Vidya Bhavan by the Deputy Commissioner for Transport, Kakinada.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, కాకినాడలో డిప్యూటి కమీషనర్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్, తన డిపార్ట్‌మెంట్ వారందరిని పురస్కరించుకొని తన జూరిస్‌డిక్షన్‌లో ఉన్న జిల్లాలలో కూడ మనిషికి 150, 200 రూపాయలు వసూలు చేస్తున్నాడు. చాల రిలయబుల్ పర్సన్, హైకోర్ట్ రిటైర్డ్ ఆఫీసర్ నా దృష్టికి తీసుకువచ్చారు. భారతీయ విద్యా భవన్ కట్టడానికి కొన్ని వేలు వసూలు చేస్తూ ఉన్నారు. భారతీయ విద్యా భవన్ కట్టడానికి లోకల్ అఫిషియల్స్, నాన్ అఫిషియల్స్ కలిపి ఈ విధంగా కొన్ని వేలు వసూలు చేయడం అభ్యంతరకరమైనది. ప్రభుత్వ ఉద్యోగులు అది చేయకూడదు. బన్ ఓనర్స్ వారందరు ఈ విధమైన జులుంకు లోను అవుతున్నారు. డబ్బు యివ్వక పోయినట్లయితే ఒక చిక్కు, యిచ్చినట్లయితే దుర్వినియోగం అయ్యే వ్యవహారంగా యున్నది. ఈ సందర్భంలో చొక్కారావుగారి పేరు కూడ తెలుపుతున్నారని నాకు తెలిసినది. భారతీయ విద్యా భవన్ రెండు మూడు లక్షల రూపాయలతో కట్టాలని, దీనికి రంగరాయ మెడికల్ యిన్‌స్టిట్యూట్‌లో ఉన్న ప్రైవేటు యండివిడ్యుయల్స్ కూడ పాల్గొంటున్నారు. ఒక యిన్విటేషన్ కూడ వచ్చింది అందులో మెంబర్స్ పేర్లు ఏమిలేవు. ఆచూకి చేసినమీదట రిలయబుల్‌గా నాకు తెలిసినటువంటిది, అఫిషియల్, డిప్యూటి కమీషనర్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఉన్నాడని విన్నాను. వారి జూరిస్‌డిక్షన్‌లో

ఉన్న విన్నారో 25 వారంలు వారు కొన్ని వేలు వసూలు చేశారని తెలుస్తున్నది. చొక్కారావుగారు దానిని ఎరుస్తారని చెపుతున్నారు. ఇది అభ్యంతరకరమైనది. దీనిని ఆపమని నేను కోరుతున్నాను. ఎవరి దగ్గర లయితే వసూలు చేశారో వారు డబ్బు స్వేచ్ఛగా యిచ్చినదికాదు. భయం కొలది యిచ్చినది కనుక ఆ డబ్బు వాపస్ చేయమని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు:—అధ్యక్షా, భారతీయ విద్యా భవన్ చారిటబుల్ సంస్థ. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సదుపాయ సంబంధములు, 1964, 12 వ నిబంధన ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు సాంఘిక చారిటబుల్ సంస్థలలో గౌరవసభ్యులుగా పని చేయడానికి లభ్యంతరం లేదు. కె. ఎస్. మున్షిగారు స్థాపించిన సంస్థ. దానిలో చాలమంది లభిగారులు ఉన్నారు. ఏ అధికారి అయినా ఎక్కడా కూడ నిర్బంధంగా విరాళాలు వసూలుచేయలేదు. దానికి సంబంధించిన సమాచారం ఎప్పుడూ రాలేదు. ఈ సమాచారం ఎచ్చిన వెంటనే కమీషనర్‌గారిని పరిశీలన చేయమని, ఒకవేళ నిర్బంధంగా వసూలుచేసి పెట్టినట్లు ఉంటే తగినమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. నాకు మాత్రం ఈ సంస్థలో ఏరాటి సంబంధం లేదు. నేను ఏలూరు పోయినప్పుడు భారతీయ విద్యా భవన్ నుంచి ఒక ఫంక్షన్ యున్నది. ఆ డేట్ కూడ నాకు జ్ఞాపకం లేదు; రావాలి అని నన్ను కోరినారు. శాసన సభ యున్నది. నాకు రావడానికి వీలులేదని చెప్పాను. అక్కడ భవనం కట్టడం అయి నన్ను ఎవరైనా ప్రారంభోత్సవానికి పిలిచినప్పుడు నేను పోవడమా, పోవద్దా లనే గాని నాకు సంబంధం ఉన్నదనిగాని నాకు యింటరెస్ట్ యున్నదని కాదు. అది నుంచి సంస్థ. హైదరాబాద్‌లో దాని బ్రాంచ్ యున్నది. చాల చోట్ల బ్రాంచెస్ ఉన్నాయి నాకు ఎలాంటి సంబంధం లేదు.

శ్రీ పి. వి. కె. రావు:—నేను ఒక నోటీసు ఇచ్చాను. అది నాకు చాల రిలయబుల్ యిన్‌ఫర్మేషన్. రిజిస్టర్డ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోర్టు, వారు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయన స్వయంగా ఏ విధంగా నిర్బంధంగా ఎన్ని వేలు వసూలు చేసినది తీసుకువచ్చారు. మంత్రిగారు యిది అవుతాము అంటున్నారు. ఇక్కడ వసూలుచేసిన విషయంలో ఈ ఆఫీసర్ యిన్‌వాల్వ్ అయి ఉన్నారు. సి. బి. ఐ. ఎంక్వయిరీ ఏర్పాటు చేయడానికి అంగీకరిస్తారా?

శ్రీ జె. చొక్కారావు:—భారతీయ విద్యా భవన్ సంస్థకు విరాళాలు వసూలు చేయడం తప్పుకాదని మనవిచేయడం జరిగింది. నిర్బంధంగా వసూలుచేయకూడదు. వారు చెప్పిన దానిమీదనే తెలిపినది. నేను కమీషనర్‌గారికి చెప్పాను. కమీషనర్‌గారి విచారణ అయిన తరువాత ఆతడు నిర్బంధంగా వసూలు చేసినది బుజువు అయితే ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది.

శ్రీ పి. వి. కె. రావు:—ఉద్యోగి వెళ్లి వసూలు చేయవచ్చునా? తన డిపార్ట్‌మెంట్ స్టీల్, బిల్ ఓవర్‌సీస్ ఆడగవచ్చునా? ఆది నిర్బంధం కాదా? దానిమీద క్లారిఫై చేయమనండి.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re :—College of Engineering and business management at Chikkadpally, Hyderabad.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, చిక్కడపల్లిలో ఒక బోగస్ యూనిట్ నడుస్తున్నది. విపిన్‌చంద్ర అనే మరేదో పేరు ఉన్నది. పెద్ద లడ్వక్‌టయిజ్‌మెంట్స్ ఇస్తున్నారు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నుంచి పిల్లలంతా వస్తున్నారు. ఇంజనీరింగ్ కోర్స్, యింకేవో కోర్సులు యిస్తున్నామని ఒక్కొక్కరి దగ్గర నుంచి వెయ్యి రూపాయలు రాబడుతున్నారు. అక్కడ మూడు రూములు ఉన్నాయి. నో టీచర్స్. పిల్లలకు భోజనానికి వేరుగా తీసుకుంటున్నారు. వారికి చదువులు లేవు. వారి ఫైన్ అంతా వ్యర్థం అయిపోయింది. ఇటువంటి బోగస్ యూనిట్స్ మన దగ్గర నడిచేటప్పుడు ప్రభుత్వం ఎట్లా ఊరుకుంటుంది? పోలీసువారు కూడ వారికి అండగా ఉన్నారు. చిట్ ఫండ్‌లో కూడ అతను అరెస్ట్ లయి ఉన్నాడు. ఈ విధంగా అతనిపైన ఎన్నో కేసులు ఉన్నాయి. అటువంటి మనిషిని ఎలా ఎలా చేస్తున్నారు? దాని విషయంలో ఒక స్టేట్‌మెంట్ చేయాలి.

Sri B. Sriramamurthy:—Enquiries reveal that Sri Vipin Chander has been running the College of Engineers & Business Management at Chikkadpalli from 1969 onwards. It has about 110 students undergoing various courses in Electronics, Tele-communications, Surveying, Architecture, Business Management, etc. The college has a staff of 25 including Lecturers (Part-time and Full time) Typists Clerks and Peons. He does not appear to be a native of Coimbatore; he now claims to be from Pholgem, Kashmir, though at one time he showed his native place as Guiaranwalla. According to him his Car was not involved in any accident in which a woman was hurt nor was he arrested. However, about 2½ years back his driver hit a cyclist details of which are not available. He is not a partner of Radha Chit Fund, Nampally, though he knows Kannan, one of the partners. Two partners of this Company, namely Kannan and Krishnan are alleged to have duped the Dena Bank to the tune of Rs. 2 lakhs and they are at present in Judicial custody. This case is being investigated by the Crime Branch, C. I. D.

2. Regarding the recognition of the institution, it is not recognised by this Government. It is purely a tutorial college coaching students for various Engineering Courses. Question of recognising such tutorial colleges does not arise.

3. Recently eleven students of the Institution, who are from outside this State, filed a complaint against Sri Vipin Chander on 10th February 1975 that he is cheating them, not allowing them to stay in the Hostels and that the college does not provide proper Laboratory and Library facilities and other amenities. One of the students, Mahendra Barooah s/o Dwijendra Barooah, claims to be a distant Clative of Sri D. K. Barooah, president of the All India Congress committee. In that complaint two students demanded refund of their

fees. The complaint was registered as Cr. No. 40/75 under Section 420 IPC at Mushirabad Police Station and the case is under investigation by the local Police.

4. Enquiries are continuing and the local Police will have it probe into the past of Sri Vipin Chander and whether he is in possession of bogus Certificates.

10-50 a.m.

శ్రీమతి జె.ఈశ్వరీబాయి:—అధ్యక్ష, పోలీసుకు ఇంటిమేట్ చేస్తున్నాం. ఎంక్వయిరీ చేస్తున్నాం అంటున్నారు. ఈ పిల్లలకు రీఫండ్ చేస్తున్నారా? వారి చదువు పాడై పోయింది. అది బోగస్ అని తెలిసినప్పుడు, అన్ని సంవత్సరాలు రన్ చేస్తూవుంటే యీ సంగతి మీకు తెలియదా?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—అధ్యక్ష, కంప్లెయింట్స్ ఎప్పుడు వచ్చాయో ఇంతకుముందు మనవిజేశాను. కంప్లెయింట్స్ వచ్చినమాట నిజమే. థరోగా ఎంక్వయిరీ చేయించడం, సమగ్రంగా అన్ని విషయాలు చూసి, వారికి ఎడ్యుకేషనల్ రిక్వయిర్ మెంట్స్ పుల్‌ఫిల్ చేసేట్లు, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని మనవి జేస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఎంక్వయిరీ ఇంకా ఎంతకాలం చేస్తారు?

శ్రీ జె. వెంగళరావు:—ఈ మధ్యనే, 15, 20 రోజుల క్రిందటనే రిపజెంట్ చేశారు. ఎంక్వయిరీ చేయిస్తాం.

re :—Atrocities of Left Communist Party Workers in Nalgonda District.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మున్‌గోడె):—అధ్యక్ష, నల్గొండ జిల్లాలో మాకు యీ సి. పి. యం. బెడద చాలా ఎక్కువ అయిపోయింది. ఈ సి. పి. యం. బెడదవలన వాలుగయిదు పోలీసు స్టేషన్స్...

శ్రీ యం. నాగిరెడ్డి:—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్...

శ్రీ జె. వెంగళరావు:—పి. పి. ఐ. అవలేదు; సి. పి. యం. అన్నారు. మీరెందుకు లేచారు అవసరంగా.

శ్రీ పి. సన్యాసిరావు:—లెఫ్ట్ కమ్యూనిస్టుపార్టీ అంటారేమిటి? రైట్ కమ్యూనిస్టుపార్టీ వున్నదా? వారికి పార్టీస్ సంగతి కూడ తెలియదు.

(శ్రీ యస్. జైపాల్‌రెడ్డి—ఇంటరప్షన్)

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—మన జైపాల్‌రెడ్డి అన్నట్లుగా, యివాళరేపు యీ విధంగా రియాక్షనరీగా మన్వ్వారు కాబట్టి మీరు యీ విషయాన్ని కొంచెం సీరియస్‌గా తీసుకోవాలి. అధ్యక్ష, యీ లెఫ్ట్ కమ్యూనిస్టు పార్టీ వారు నల్గొండ జిల్లాలో...

శ్రీ యం. నాగిరెడ్డి:—లెఫ్ట్ కమ్యూనిస్టుపార్టీ ఏమిటి?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—మీ కమ్యూనిస్టులలో రెండు వర్గాలు—ఒకటి, రైట్ రియాక్షనరీ, రెండు—లెఫ్ట్ రియాక్షనరీ... (నవ్వులు)

అధ్యక్షా, చౌటుప్పల పోలీసు స్టేషన్, మునుగోడు పోలీసు స్టేషన్, నారాయణపురం పోలీసు స్టేషన్స్ ఈ గ్రామాలలో వున్న కమ్యూనిస్టు వ్యక్తులు ఎవరయితే వున్నారో వారు ఒక గ్రూపుగా ఏర్పడి, గ్రామాలలో డకాయిటీలు, దౌర్జన్యాలు, చేయించడం (కాప్స్ లూట్ చేయించడం, తరువాత రైతులు మార్కెట్ కమిటీలో అమ్మకుని తీసుకుపోతున్న ధాన్యాన్ని కూడా లూటీ చేయడం ఈ లెఫ్ట్ కమ్యూనిస్టుపార్టికి కార్యక్రమం అయిపోయింది. కాబట్టి, ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. తరువాత యిదిగాక సుద్దబావి హామ్లెట్ ఆఫ్ చిమియాల గ్రామంలో వైన్స్ డిశెంబరు నాడు ఒక డకాయిటీ జరిగింది. 75 వేల రు.ల క్యాష్, కొంత గోల్డ్, సిల్వర్ కూడా పోయింది. లేడీస్‌ను మొలెస్టర్ చేసినారు. అక్కడ జన్నారెడ్డి, రంగారెడ్డి అనే సి. పి. యం. నాయకులు ఈ డకాయిటీ లీడ్ చేసినట్లుగా సస్పెక్ట్ కాబడింది. ఇంతవరకూ ఎవరూ అరెస్టు కాలేదు. ఇదిగాక ఈ దయ్యాల వీరప్ప కొంతమంది కార్యకర్తలు కలుకుంట్ల గ్రామంలో మిర్చి చేలో జొరబడి లూటీ చేస్తుంటే మేకా నర్సిరెడ్డి అనే అతను లేచి వారిని పట్టుకొనబోతే అతన్ని దెబ్బ కొట్టడంవల్ల అయిదు పళ్లు విరిగిపోయినవి. అదేగాక, ఈ చౌటుప్పల పోలీసుస్టేషన్ లిమిట్స్‌లోగల కొండూరు, ఏపూరు గ్రామాలలో రెండు మర్డర్సు జరిగినవి. ఆ కల్ప్రిట్స్, ఆ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఈ రోజువరకూ అరెస్టు కాబడలేదు. అదేగాక, తేలకంటిగూడెం, హామ్లెట్ ఆఫ్ కొనగల్లు గ్రామంలో కూడా ఇద్దరిని హత్య చేశారు. 9 జనవరి నాడు. అతను మాలీపటేల్, గవర్నమెంటు సొమ్ము రు. 6,500 లు తహసీల్ ఆఫీసులో కట్టడానికి పోతుంటే అతనివద్ద నుంచి కూడా లూట్ చేయడం జరిగింది. అదేగాక, నూర్యాపేట తాలూకాలో ఈ నడుమ కరివిరాల గ్రామంలో కూడా ఒక మర్డర్ చేశారు. వెరకపల్లి గ్రామంలో రైతులు మెన్యూర్స్ తీసుకుపోతుంటే వారిని అడ్డగించి కాళ్లు, చేతులూ విరగ్గొట్టడం జరిగింది. నల్గొండ జిల్లాలోని ఈ గ్రామాలలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీవారు తీవ్రమైన దౌర్జన్యాలు చేస్తున్నారు. వారిని ఆపడానికి అప్పుడువున్న యస్. పి. గారు ఏమీ చర్యలు తీసుకోలేకపోయినారు చాలా కేసులలో వారు అరెస్టు కాలేదు. ముఖ్యమంత్రిగారు ఈ విషయమై చర్య తీసుకుని, వారు చేస్తున్న దురంతాలు, దురాచారాలు అరికట్టాలి. ఈ జన్నారెడ్డి, పుట్టబాక రంగారెడ్డి ఇంతవరకూ అరెస్టు కాలేదు. చౌటుప్పల ఏరియాలో జరిగిన రెండు మూడు మర్డరు కేసు-లో, వెంటనే వారిని అరెస్టు చేసే ప్రయత్నం చెయ్యాలి. ఈ చౌటుప్పల, మునుగోలు, నారాయణపురం పోలీసు స్టేషన్స్ స్ట్రెంథెన్ చెయ్యాలి. నల్గొండలో మంచి సర్కిల్ ఇన్‌స్పెక్టరును వేసి వీరి దుర్మార్గాలను ఆపమని ముఖ్యమంత్రిగారిని నేను ప్రార్థిస్తున్నాను.

The Chief Minister (Sri J. Vengala Rao) : Sir, At Telakantigudem, a hamlet of Kangal Village, faction exists between the groups of Congress and Marxists. Vedula Venkatarangareddy,

Malipatel of the Village who was a staunch Marxist left the party and joined Congress during the end of January 1974. In order to prevent violent clashes between the two groups, security proceedings were initiated and the matter is subjudice.

On 9th February 1975, Nakka Peddiah and 19 other Marxists armed with deadly weapons way-laid and belaboured Venkataranga-reddy to death near Kanagal Village. His cousin Edula Mallareddy who tried to intervene and prevent the fatal assault was also beaten to death by the accused. 15 of the 20 accused have been arrested and vigorous efforts are continued to round up the remaining accused. A Police picket was also stationed at the Village to restore confidence among the Villagers. The allegation of loot of Rs. 6,500 was found to be not correct.

The offence at Kondur Village relate to Cr. No. 56/75 U/S 302 IPC of Choutuppal PS in which Jakkidi Papireddy was waylaid and killed by Jakkidi Ramreddy and 8 others on the outskirts of Pedda-kondur h/o Chinnakondur Village. The motive for this offence was found to be previous enimity caused by land disputes. Out of 9 accused, 5 have been arrested on 12th December 1974 and remanded to judicial custody and the remaining persons are absconding. The case was charged on 16th January 1975 and non-bailable warrants have been obtained in respect of the absconding accused.

At Epur Village, Pisati Sattireddy, Sarpanch of the Village was way-laid between Epoor and Pisativanigudem on 23rd October 1974 by Gummi Bakkareddy and 8 others and killed with axes and sticks. The motive was to gain supremacy in Village politics. All the accused, except Gummi Lingareddy who is absconding, surrendered before the Munsiff Magistrate, Bhongir on 16th of December 1974. The case was charged on 16th January 1975 and is now pending trial.

As regards the offence in Suryapet Taluk, One Elugu Janaiah was murdered by Elugu Lingiah and 15 other Marxists of Karvirala and Kothagudem Villages on 5th November 1974. The motive for this Offence was a dispute with Elugu Sattiah and others over the utilisation of water from a channel for agricultural Purposes. On the morning of 5th November 1974, accused Elugu Sattiah and 15 others armed with deadly weapons attacked Janaiah and after dragging him out of the house, inflicted fatal injuries on him. When his relations tried to intervene, they were also assaulted by the accused. All the sixteen accused in the case were arrested on 16th November 1974 and the case was charged on 2nd December 1974 and is now posted to 7th March 1975 for committal orders.

The Police not only took prompt action to investigate the incidents and arrest the accused but also took effective measures to curb the violent tendencies by initiation of security proceedings. However, the situation in the Villages is being watched and further preventive action will be taken as and when circumstances warrant.

re : Export of inferior quality sugar to Middle East countries by the Andhra Sugars Ltd., Tanuku.

re:—Hunger strike by the employees of Andhra Pradesh Public Health Services.

11-00 a. m.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—అధ్యక్షా, మునుగోడు పోలీసు స్టేషను విషయం కూడా నేను మెన్షన్‌చేశాను. దానిని గురించి ముఖ్యమంత్రిగారు ఏమీ చెప్పలేదు. సుద్దబాయిగూడ, కలకండ్ల, చెలమడ గ్రామాలలో చేసిన లూటీల గురించి కూడా రాలేదు. మునుగోడు, చౌటుప్పల, నారాయణపురం పోలీసు స్టేషను లిమిట్సును స్ట్రెన్దెన్ చేయడం, వల్లగొండలో మంచి సర్కిల్ యిన్‌స్పెక్టరును పెట్టడం వంటివి చేస్తేనే అక్కడ శాంతి భద్రతలకు అవకాశం వుంటుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—ఇవన్నీ చూస్తాము.

re:—Export of inferior quality sugar to Middle East Countries by the Andhra Sugars Limited, Tanuku.

శ్రీ ఎం. నాగిరెడ్డి:—తక్కువ గ్రేడుది ఎక్కువ గ్రేడు పేరుతో పంపించారనీ, చీటింగు జరిగిందని మంత్రిగారు షార్టు నోటీసు క్వశ్చనుకు జవాబు చెబుతూ వారు అంగీకరించడం జరిగింది. కాని అప్పుడు అక్కడ మేనేజింగు డైరెక్టరు—మున్నగువారి పేర్లు చెప్పలేదు. దీనికి ప్రధానంగా బాధ్యులైనవారిమీద చర్యలు తీసుకోకుండా యితరులమీద ఎందుకు...

Mr. Speaker:—It was also answered The Central Government has to take action for initiating action and the local police assist. That is what is stated already.

శ్రీ జె. చొక్కారావు:—అధ్యక్షా, షార్టు నోటీసు క్వశ్చన్సు మీద నేను రెండు సార్లు దీనికి సమాధానం చెప్పడం జరిగింది. ఆనాడు నేను పైలుమంచి చూచి పేర్లుకూడా చెప్పడం జరిగింది. జనరలు మేనేజరు పేరు రామయ్య, సహాయ కార్యదర్శి పేరు గంగయ్య. ఆ షుగర్ ఫ్యాక్టరిమీద కేసు వున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రాసింది, చార్జిషీట్ అంతా అక్కడ వున్నది...

re:—Hunger strike by the employees of Andhra Pradesh Public Health Services.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి:—అధ్యక్షా, ఇది పబ్లిక్ హెల్త్ సర్వీస్ ఉద్యోగులకు సంబంధించినది. మినిష్టరుకూ, డైరెక్టరుకూ కూడా వారు ఎన్నో రిప్రజెంటేషన్సు చేశారు. వారి గ్రీవెన్సెస్‌ను వీరు వినలేదు. వినడానికి డైరెక్టరుకు పైము లేకపోయింది. యూనియన్ రిప్రజెంటేటివ్స్ వెళ్ళి చెప్పారు ఎమికబుల్ సెటిల్మెంటు కావాలని, దానికి కూడా ఒప్పుకోలేదు. ఎంప్లాయీస్ అల్టిమేటం ఇచ్చారు గ్రీవెన్సెస్ రిడ్రెస్ చేయకపోయినట్లయితే హంగర్ స్ట్రయిక్ చేస్తాము, సత్యాగ్రహం చేస్తాము, యాజిటేషను చేస్తాము అంటున్నారు. ఆ విధంగా చేయడంవల్ల మెడికల్ యిన్‌స్టిట్యూషన్సులో పనంతా పారలైజు అయింది. వారి గ్రీవెన్సెస్ ఎంతవరకు అంగీకరించారు?

Calling Attention :
re : Grant of pattas to Deshmukhs, etc. for lands purchased by them from Jagirdars in the Telangana area.

* Sri K. Rajamallu:—This question was answered already in two short notice questions put by Hon. Member Sri Syed Hassan four days back. I think it is a repetition. Even then, I will make a statement.

I had already made a Statement on 27th February 1975 under Rule 341. However, I submit as follows :—

"The Andhra Pradesh Public Health and Hospital Employees Union has put forth about 26 demands. These demands have been discussed in a series of meetings with the representatives of the Union and the Director of Medical Services. In pursuance of the discussions held, out of the 26 outstanding demands, as many as 17 demands have been finalised. The remaining 9 demands require thoough examination before arriving at a decision, as they involve financial implications.

Regarding individual cases, the Director oi Medical Services is attending to them as and when they are brought to his notice. He is having a series of meetings with the Union representatives to dispose of such individual cases.

Under these circumstances the Members are advised not to resort to any agitational approach to the problem."

On the day I answered the Short notice question put by Hon. Member Shri Syed Hassan, the Union leaders came and met me and they agreed to give me some time to dispose of the remaining cases in due course.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : కొన్ని కేసెస్‌లో సెటిల్‌చేశారు. కానీ యింకా చేయవలసినని కొన్ని వున్నాయి. వాటిని ఎప్పుడు చేస్తారు? వీరంతా స్ట్రయికులో వున్నారా లేక పని చేస్తున్నారా?

శ్రీ కె. రాజమల్లు : వారు స్ట్రయిక్ చేయడం లేదు, పని చేస్తున్నారు. ఈ నెల ముగిసేలోపలనే మిగతా కేసుల విషయంలోకూడా ఫైనల్ డెసిషన్ తీసుకుంటామని నేను చెప్పాను.

re . Grant of pattas to Deshmukhs etc. for lands purchased by them from Jagirdars in the Telangana area.

శ్రీ ఎం భాగారెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు ప్రభుత్వంలో ఎన్నో రకాల భూములు ఉండె. జాగీరు, పాయిగా, ఈనాం, మక్తా—ఇటువంటివి ఉండె. 1955 లో యిమర్జ్ ఎబాలిష్ చేసిన తరువాత—జాగీరు ఎబాలిషన్ అయిన తరువాత రూల్సు ప్రేమ్ చేయబడినాయి. కానీ ఆ రూల్సు యింప్లిమెంటు కాలేదు. అవే రూల్సును మహారాష్ట్రలో, కర్నాటకలో ఆ ప్రభుత్వాలు యింప్లిమెంటు చేసుకోవడం జరిగింది. అప్పుడు కె. వి. రంగారెడ్డిగారు ఉండేవారు. జాగీరుదారులకు, ఇనాందారులకు కొన్ని కోట్ల రూపాయల కాంపెన్సేషను యివ్వబడిపుండె. కాబట్టి ఆ భూములను

بلا معاوضہ قابض قدیم کے نام پٹہ کیا جائے۔

రూల్సు ఫ్రేం చేశారు. తెలంగాణా ప్రాంతములో యింప్లిమెంటు కాలేదు. తరువాత మళ్ళీ 1967 లో రూల్సు ప్రెమ్ చేశారు. అవి కూడా యింప్లిమెంటు కాలేదు. గత 20 సంవత్సరాలలో జాగీర్దారులు, దేశపాండేలు, దేశముఖ్‌లు ప్రభుత్వం నుంచి కొన్ని కోట్ల రూపాయల కమ్యుటేషను ఎమౌంటు తీసుకోవడం జరిగింది. ఆ భూములను అమ్ముకునే అవకాశం వారికి దొరికింది. ఒక వైపు ప్రభుత్వం మరొకవైపు ప్రజల నుంచీ కూడా—అమ్ముకోవడంవల్ల వారు లాభపడ్డారు. కానీ సీలింగు యాక్టు వచ్చిన తరువాత అటువంటి భూములు కొన్నవారికి—లీగల్‌గా ఆ జాగీర్దారులు అమ్మే అర్హత లేకుండె. రిజిస్ట్రేషన్, ట్రాన్సఫరు కాలేదు. 10, 20, 25 ఎకరాలు—పేద రైతులు ఆ భూములను డెవలప్ చేశారు. సీలింగు యాక్టు వచ్చిన తరువాత ఇనాం ఎబాలిషన్ క్రింద డ్రాఫ్ట్ రూల్సు గవర్నమెంటు వోటిపై చేసినవి—ఫైవల్ రూల్సు యింకా రాలేదు. ఇంప్లిమెంటు కాలేదు. అదీగాక సీలింగుయాక్టు యింప్లిమెంటు అవుతున్నదానినిబట్టి చూస్తే పేద రైతులకు నష్టమవుతుంది. అదృష్ట 11-10 a.m. వశాత్తు రెవిన్యూ మంత్రిగారు తెలంగాణా భూములు గురించి బాగా తెలిసినవారు. వారు సవరణ తీసుకువచ్చి కాని మరొక విధంగా కాని ఇనాం ఎబాలిషన్ రూల్సు అమలు చేసిన తరువాత సీలింగు ఎఫెక్ట్ చేసేటప్పుడు వారందరిని రక్షించాలని కోరుతున్నాను. మష్‌రూతుల్ ఖిద్మత్ భూములు ఉన్నాయి. 40–50 ఎకరాల భూమి కలవారు కూడా సీలింగ్ చట్టం ప్రకారం కొంత సరెండర్ చేయవలసి ఉండగా వందల ఎకరాలు ఉన్నప్పటికి వారి స్వాధీనంలో ఉన్నప్పటికి వారే అనుభవిస్తున్నప్పటికి ఈ భూములలో ఒక సెంటు కూడా సీలింగ్ క్రింద ఎఫెక్ట్ కాకుండా ఉంటాయి. ఆరు వందల ఎకరాలున్న వారికి సెంటు భూమి పోకుండా 50 ఎకరాలున్న వారికి పోయేట్లు లా చేయడం మంచిది కాదు. ట్రిబ్యూనల్ మ ఎప్రోచ్ కావాలి. పిటిషన్ పెట్టుకోవాలి, బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ వారిపై ఉంటుంది అనే రీతిగా పేదలను బాధించవద్దని కోరుతున్నాను. రూల్సులో సవరణతెచ్చి కాని వేరే బిల్లు తీసుకువచ్చి కాని తెలంగాణా ప్రాంతంలో అటువంటి కేసులు వేలకొద్ది ఉంటాయి కనుక వారందరిని రక్షించాలని కోరుతున్నాను.

*Sri P. Narasa Reddy :— As a result of the coming into force of the Hyderabad Jagir Abolition Regulation, 1358 Fasli all persons who were cultivating the Jagir lands whether settled or unsettled automatically became pattedars in respect of lands which were under their personal cultivation (Seri Kud-kusht). If any person had purchased such lands from the Jagirdars, he should have approached the Revenue authorities in the usual manner for mutation under the provisions of Record of Rights Regulation. This is only if the purchasers were in possession and enjoyment of the lands on the date of Jagir abolition.

With regard to inam lands, all Inams are Atiyat grants. According to section 6 of the Hyderabad Atiyat Enquiries Act, 1952 Atiyat grants shall not be liable to be transferred or encumbered in any manner or to any extent whatsoever and it shall not be lawful for any court to attach or sell any Atiyat grant or any portion or share thereof.

Under the Andhra Pradesh (Telangana Area) Abolition of Inams Act, 1955 all minor inams, except inams held by or for the benefit of charitable and Religious institutions and inams held for rendering Village service useful to the Govenrment or to the Village community including Sethsindhi, Neeradi, Baluatha stood abolished. The operative provisions of the Act were, however, kept in abeyance pending enactment of more comprehensive law for covering the excepted inams also. The comprehensive Act, namely the Andhra Pradesh (Telangana Area) Abolition of Inams Act, 1967 was passed in the year 1967. This Act was in the process of implementation when it was struck down by a Division Bench of the High Court of Andhra Pradesh in the year 1970 on the ground, among others, that it did not provide for Payment of compensation. The Government considered the matter and directed implementation of the eariier Act, 1954 all over Telangana with effect from 1st November, 1973. A set of draft Rules were published in the Gazette inviting objections. The objections/suggestions received are being considered and rules as finalised will be published shortly so that the Inams Abolition Act can be implemented without further delay. As all the inam lands are Atiyat grants, they are inalienable and any illegal transfers will become null and void. Every effort will be made for speedy implementation of the Inams Abolition Act, 1954 all over Telangana.

As regards the provisions of the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricu'tural Holdings) Act, 1973–which has come into force on 1st January 1975 – the expression 'holding' includes only lands held lawfully and where a land is 'held' by one person in one capacity and another person in another – capacity – both the Persons have to include the same land in their respective 'holdings' while filing declarations under sections 8 or 18 of the Act as the case may be. For example where a person is in possession of land lawfully by virtue of part performance of contract for sale (Section 53–A Transfer of Property Act) that person and the person who has parted possession but is still the owner (due to the fact that legal and valid transfer of title has not taken place as no instrument or deed of transfer has been registered) – have both to declare the same land in their respective holdings if they are liable to file declarations under the Ceiling Act.

Sri P. Narasa Reddy:—As regards to persons who are in occupation of land under any Deed from Jagirdars, for 12 years price to 1st November 1973, he will be deemed to be the owner of the land and his possession will be protected.

Sri E. Ayyapu Reddy (Panyam):—Reference has been made to the Land Ceiling Act. In Telangana, it is well known that Jagirdars and Deshmuks are holding lands extensively since more than 12 years. Under the rules, they have to file their declarations and they will naturally file their declarations stating that all these lands are belonging to them. Automatically, they will get huge compensations. It is a peculiar situation and has to be tackled. Will the Government take appropriate steps to rectify the land records and examine the cases where these Jagirdars, Inamdars, etc., who do not have the actual possession, are there? Will the Government consider these facts strictly?

*Sri P. Narasa Reddy:—If the name appears in the registers that he has been in possession of land since 12 years as on 1st November 1973 continuously, he will be protected. If there are any cases as referred they can file objections before the Tribunal. However, we shall see that no such discrimination is shown.

re:District Co-operative Consumers Central Store established by Sri Agarwal.

*Sri Syed Hasan:—The Co-operative Department is a horrible mess. I will be just stating some points and I request the Minister to answer them.

Probably you know, Sir, even for allotment of fair price shops for foodgrains and other essential commodities, care has been taken and that those who are already in the trade or not allotted fair price shops. The persons who are already in the trade or their relatives are not allotted. We must see for better distribution such extra precaution is essential to of scarce and essential commodities and see that people does not suffer. But in this regard the policy of the Department co-operation seems to be difficult. I am going to refer a case. There is a Central Consumers Stores is headed by a person by name Mr. Changamull Agarwal is there. He is a trader in cloth and he is already holding Azamzahi Mills cloth quota. He is doing his business at Ghasi Bazar. First he entered into this business by getting Co-operation with the non-operative societies, who were already having the quotas of cloth and other commodities. He buys the quota from them and black-markets. He was holding power of attorney of those bogus societies and doing the business. This can be ascertained from the District Co-operative Society which exists in Hacca premises. Whether all the time 11-20 a ר
he submitted the power of attorney or not is not known. But he knew the trick of the trade in the Co-operative Department. Encouraged by he went further and he had purchased certain societies. Of them, I would mention the names of two or three. (1) Darul-Shafa Consumer Co-operative Society, (2) Dood Bowli Consumer Co-operative Society and (3) the Consumer Co-operative Society situate at Shali Banda. He had purchased similar other societies. Encouraged by the Registrar of Co-operative Societies, he had also formed a Society called "Jagriti Consumers Co-operative Society". All this happened and continued. Till this time, the Registrar of Co-operative Societies and the Chandumul Agarwal were strangers to each other. But during this period they

came to some understanding. A Deputy Registrar was posted to enquire into the details of these 14 co-operative societies which were managed by this Changamal and it is very clearly mentioned in the report against him that vested interest was there and the society (central stores) was also a bogus one. This was specifically mentioned by the Deputy Registrar. Then the Registrar and this marwadi Changumal came closer and come to some understanding. The result of this was the Deputy Registrar was forced by the Registrar to change the earlier report, otherwise he would be transferred. Sir, two days back he was transferred to take over some other charge in the city. Yesterday he threatened that if the report is not changed and a favourable report is not filed in the relevant papers, he would be transferred to districts. I do not know as to what had happened yesterday evening. This is the correct report which I received till yesterday. Co-operation is the back bone of Socialistic Pattern of Society. This is the co-operation.

As you know, Sir, there is a procedure that no one should lift the material directly from the Mill or the confiscated goods. Unless the Consumer Federation writes to National Consumers Federation, one should not lift. There it has to be okeyed. Because the Registrar and this Chandumal were hand in glove with each other. Registrar wrote to the Consumer Federation. They refused. Thereafter, he managed through his subordinate, P.A. to the Collector who is in the Deputy Registrar's cadre. He was asked to recommend for the material to be lifted and his recommendation was to the extent of Rs. 1 lakh. The Registrar has invoked his powers and he had authorised this Chandumal to go to Bombay and lift the confiscated goods worth Rs. 5 lakhs. Is this the co-operative movement? Is this the way the Co-operative Department should run? Before expressing my opinion, and coming out in clear words, I would like to know what is the reaction of the Minister for Co-operation. I want to know whether he is supporting or he would come out with clear facts.

The Minister for Co-operation (Sri B. Subba Rao):—An application in the prescribed form signed by authorised representatives of 14 Primary Co-operative Stores and Multipurpose Co-operative Societies functioning in the Hyderabad district was received on 2nd November 1974 by the Deputy Registrar, City Circle, Hyderabad from Sri Changamal Agarwal representing Dharushifa Consumers Co-operative Stores as Chief promoters. After observing the usual formalities the Deputy Registrar, City Circle registered the Hyderabad Central Consumers Co-operative Stores on 4th January 1975, Sri C. Agarwal became the President of the Ad-hoc Committee constituted for a period of 3 months from the date of registration. The paid-up share capital of the society is Rs 1 01 600 contributed by all the 14 affiliated societies. The Collector, Hyderabad had appointed the Stores as one of the wholesalers for controlled cloth for the District and also as a retailer. The Central Stores started functioning from 25th January 1975. The Stores has also secured allotments of controlled cloth from the Civil Supplies Department and also confiscated goods from the State Federation of Consumers Co-operative Central Stores Limited at the

time of its starting. The Stores has received from its inception confiscated goods including cloth worth Rs 50,915-56 P. They have disposed of Rs. 48,822-91 P. by 4th March 1975. These goods were received by the Stores from the State Consumers Co-operative Marketing Federation, Hyderabad.

If any case of mal-practice of irregularity on the part of the Central Stores or any of the affiliated Primary Stores is brought to light, appropriate action will be taken.

అధ్యక్ష, దీని చుట్టూర కూడా 50 వేల రూపాయలు కిస్తుల్లయిన్ బట్టి ఫెడరేషన్‌కి వచ్చింది. డిస్ట్రిబ్యూషను జరిగింది. చుట్టూర ఎంప్లోయీస్ దెగ్గిట్టి 5 లక్షల వర్త్ ఆఫ్ స్టాపు బొంబాయికి వాపసు మాట వాస్తవం. మామూలుగా కన్‌సూమరు ఫెడరేషను ద్వారానే జరగాలి. డైరెక్టుగా రిజిస్ట్రారు బొంబాయి బట్టి గురించి వాపసు మాట వాస్తవం. దాని మీద ఎందుకు యివ్వమని చెప్పారని రిజిస్ట్రారును అడగడం జరిగింది. రిప్లయి వచ్చిన తరువాత యీ విషయం తెలియచేస్తాను 50 వేల రూపాయలకు సంబంధించిన దాని గురించి కార్డ్స్ మీద యిచ్చినట్టు 500 చిల్లర మందికి బట్ట యిచ్చినట్టు రికార్డెడ్ గా ఉంది. 5 లక్షల వర్త్ ఆఫ్ స్టాకు డైరెక్టరు బొంబాయికి వాపసు పంపడం మాత్రం చేసినట్టు చెప్పింది. వచ్చిన తరువాత పంచిపెట్టడానికి వీలులేదని యిన్‌స్ట్రక్షన్సు యిచ్చాము. ఎవరేమైనా జరిగింది. ఇంకారాలేదు. ఎస్తే కన్‌సూమరు ఫెడరేషను ద్వారా మళ్ళింది. ఎందుకల్ల మీరు బొంబాయికి వాపసని రిజిస్ట్రారు అడగడం జరిగింది. దానికి వచ్చిన తరువాత యాక్షను తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : దేశంలో కన్‌సూమర్ ఫెడరేషన్ ఉంది. మళ్ళా ప్రయివేటు సొసైటీలున్నవి. ఈ వధ్య ఏ జిల్లాలో కూడా యిలాంటి మార్వాడీ అగర్వాల్ చేసిన సొసైటి ఎక్కడా లేదు. గవర్నమెంటు పాలసీ డెసిషను మార్వాడీలను కన్‌సూమర్ సొసైటీలకు ఎలాంటి సంబంధం లేదు. డి. ఆర్. ప్రయివేటు సొసైటీలను యిన్‌వెస్టిగేటు చేసి రిపోర్టు చేశాడు, ఫంక్షనింగ్ సరిగా లేదని, ఏమీ యివ్వ కూడదని అతని రిపోర్టు రిజిస్ట్రారుగారు చదివారా? కన్‌సూమర్ ఫెడరేషన్ ఈజ్ ది హైయస్ట్ బాడి వారు కర్నూలు సొసైటీకి యివ్వమని యిచ్చింది. రిపోర్టు యిచ్చిన తరువాత కన్‌సూమర్ కో ఆపరేటివ్ ఫెడరేషన్‌కు వ్యతిరేకంగా ఎందుకు డెసిషన్ తీసుకున్నారు. అది సబబా ?

శ్రీ బి. సుబ్బారావు : ప్రైమరీ సొసైటీలు ఎట్లా ఫంక్షన్ చేస్తున్నదీ వారు 11-30 a.m. చెబుతున్నారు. అవి ఏ విధంగా వున్నవి, ఏమి ఎలిగేషన్స్ వాటిపైన చేసినవి రిపోర్టు తెప్పించి చూస్తాను. ఫెడరేషను ద్వారా కాకుండా డైరెక్టుగా ఎందుకు యివ్వవలసి వచ్చినదని రిజిస్ట్రార్‌ని అడిగాను. అమ్మడానికి వీలులేదని అపుచేయడము జరిగింది. 5 లక్షల రూపాయల విలువగల కాన్‌ఫిన్‌కేబుల్ గుడ్స్ నిరుదలచేయడానికి వీలులేదని అన్నాను. బొంబాయి నుంచి వచ్చినవట్టికి అమ్మడానికి వీలులేదని చెప్పాను. ప్రైమరీ

సొసైటీల ఫంక్షనింగ్ బాగా లేదని చెబుతున్నారు. ఎంక్వయిరీ చేయిస్తాము అలాంటిది వుంటే డ్రాప్ చేయిస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : డైరెక్ట్‌గా ఎందుకు యివ్వవలసి వచ్చినది. రిజిస్ట్రార్ విషయములో మంత్రిగారికి ఏమైనా అనుభవము వున్నదా ? రిజిస్ట్రార్ ఐ ఎ. యస్. ఆఫీసరు. ఎవరికి వినరు, కరప్ట్ ఆఫీసర్స్‌లో వారు ఒకరని మంత్రిగారికి తెలుసా ? దీనివిషయములో ఒక లక్ష రూపాయలు ముట్టేటప్పటికి పెర్మిషన్ ఇచ్చారు. అది ఎంక్వయిరీ చేయిస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు : దానికి సంబంధించిన బట్ట అమ్మడానికి వీలులేదని అన్నాను. ఫెడరేషనుకు వస్తుంది. స్టార్స్‌కి యివ్వడానికి వీలులేదని అన్నాను. డైరెక్ట్‌గా ఎందుకు యివ్వవలసివచ్చినది రిజిస్ట్రార్‌గారిని అడిగాను. రిపోర్టు వచ్చిన తరువాత యాక్షను తీసుకుంటాను.

Sri Syed Hasan .— In registering ordinary societies, it takes almost 11 months or an year. My point is that the Deputy Registrar, Consumer, had enquired into the details of this society and the report is suppressed. It is found in the files. In this particular society, election has been fixed on second April. These are bogus primary societies. This has to be stopped. Assurance has to be given to the effect that election would be stopped. Why not this matter be referred to Police, regarding this Agarwal affair.

శ్రీ బి. సుబ్బారావు : డెప్యూటీ రిజిస్ట్రార్ వ్రాసిన రిపోర్టును తెప్పించే ఏర్పాటు చేస్తాను. 30–1–74 నాడు అప్లికేషను పెట్టారు. 17–9–74 నాడు రిజిస్ట్రార్ పర్మిషన్ యిచ్చారు. 4–1–1975 నాడు రిజిస్ట్రర్ అవడము జరిగింది. కొంచెము టైము తీసుకొన్నది. హరీబరీగా ఏమీ జరగలేదు. పోలీసుకు రిఫర్ చేయడానికి అభ్యంతరము లేదు. తప్పకుండా రిఫర్ చేస్తాము.

Sri Syed Hasan :—My point is that the election which has been fixed on 2nd of April has to be stopped. An assurance has to be given that there would not be elections till the police report is received.

శ్రీ బి. సుబ్బారావు : బట్ట అమ్మడానికి వీలులేదని ఆపుచేశాను. చాలాకొద్ది రోజులలోనే ఎలక్షన్స్‌కి డేట్ వస్తున్నది. ఇది మూడు నెలల కెంపరరీ కమిటీ. ఎలక్షన్స్‌ని ఆపుచేసి ఒక ఆఫీసరును వేస్తాము.

శ్రీ యస్. నాగిరెడ్డి : ఈ సొసైటీ ఓపెనింగ్ సెర్మనీ కూడ జరగకముందే దీనికి 5 లక్షల రూపాయల విలువగల కోటా యిచ్చారు. ఓపెనింగ్ సెర్మనీకి ఆహ్వానిస్తున్నామని అన్నారు. వారికి యివ్వాలనే ధరఖాస్తుపైన 5 లక్షల విలువగల కోటాకు ఆర్డరు వేశారు. స్టార్ట్ కాకుండానే ఎట్లా ఆర్డరు వేశారు ?

శ్రీ బి. సుబ్బారావు : స్టార్ట్ అయినది. తరువాత అప్లయి చేశారు.

Demand No.
XLI—Industries.
XLII—Village and Small Industries.
XLIII—Mines and Minerals.
(Voted)

శ్రీ యమ్. నాగిరెడ్డి : రిజిస్ట్రేషన్ అయినది. ఓపెన్‌కాలేదు. ప్రూఫ్ చేస్తాను. రిజిస్ట్రారుగారియొక్క నోటీసులోనే వుంది. స్టార్ట్ చేయబోతున్నారనేది వుంది. ఓపెన్ చేసే లోపల బెనిఫిట్ చేయాలని కోటా యిచ్చినట్లు వుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : రిజిస్ట్రారుగారిది తప్ప అని మంత్రిగారు ఒప్పుకొంటున్నారా ? లట్లా ఒప్పుకొన్నట్లయితే రిజిస్ట్రార్‌గారిని సస్పెండ్ చేస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు : ఎందుకు యివ్వవలసివచ్చినదని అడిగాము. రిపోర్టు వచ్చిన తరువాత తప్పకుండా యాక్షను తీసుకొంటాము.

Mr. Speaker. Calling attention item No. 7 is postponed. Now Mr. C. V. K. Rao will wind up.

VOTING OF DEMANDS FOR GRANTS FOR 1975-76

Demand	No.	XLI	Industries
do	do	XLII	Village and Small Industries
do	do	XLIII	Mines and Minerals

శ్రీ సి. వి. కె. రావు : అధ్యక్ష, పరిశ్రమల పద్దుపై చివరి దశకు వచ్చాము. మంత్రిగారు తమ పాలసీ స్టేటుమెంటులో ఒక మాట చెప్పారు. ఎవరిని విమర్శించే ఉద్దేశ్యము కాకుండా జరగవలసిన పురోగతిని యితోధికము చేయడానికి వాస్తవ విషయాలు వివరించబడుతున్నవి అన్నారు. చాల కాలానికి వాస్తవ విషయాలమ ప్రభుత్వము గుర్తించినదమకొంటున్నాను. ఎవరిని విమర్శించడానికి ఉద్దేశ్యములేదని అంటున్నారు. ఎవరిని ఎవరు విమర్శించాలని అన్నారు ? వాస్తవాన్ని గుర్తించిన తోడనే దానిని అమలులో పెట్టాలని కోరుతున్నాము. ప్రజాస్వామిక విధానములో సత్యము, న్యాయము, ధర్మమును గుర్తించినవుడు అమలుపెట్టవలసివుంటుంది. అమలుపెట్టనివారు నేరస్థులవుతారు. రాష్ట్ర నాగరికత అభివృద్ధి చెందాలన్నట్లయితే పరిశ్రమలగురించి ప్రభుత్వము ప్రధాన బాధ్యత వహించాలి. కష్టించే ప్రజలయొక్క లేబరునుంచి ఆస్థి పాస్తులు వస్తాయని విశ్వసించేవాణ్ణి. వారి కష్టార్జితముతో దేశమును సస్యశ్యామలము చేయడానికి, దేశములో వున్న ప్రజలకు వస్తుసామగ్రికలుగ చేయడానికి, తద్వారా దేశాన్ని నాగరికమైన పద్ధతిలో తీసుకుపోవడానికి వని చేయడంలేదని చెప్పవలసి వుంటుంది. పారిశ్రామికాభివృద్ధిని నిర్లక్ష్యము చేయడము వల్ల దేశము పేదరికములో వుందని హెచ్చరిస్తున్నాను. ఎవరిని ఎవ్వరూ విమర్శించుకొవడములేదు. ఎవరి బాధ్యత అన్నపుడు ప్రభుత్వ బాధ్యత అంటాము. ప్రభుత్వానికి చేతకాదు అనే విషయము కాదు. కాని ప్రభుత్వ ఇంటరెస్ట్ వేరే విధంగా వుంది. దేశ సంపదను వృద్ధిచేసి తద్వారా దేశము పురోగమించడానికి కృషి చేయాలి. దేశము మొత్తము మీద పరిశ్రమల ఉత్పత్తి నుంచి వచ్చే సగటు ఆదాయము 184 రూపాయలని ఒప్పుకొన్నపుడు ఇంత పెద్ద

రాష్ట్రమయిన మన ఆంధ్రప్రదేశ్ లో 111 రూపాయలే వుండడానికి కారణము ఏమిటి అనేది చెప్పాలి. జవాబు చెప్పకుండా పారిపోవడము మంచిది కాదు. దేశము మొత్తము మీద ఏవరేజ్ న 54·9 కిలో వాట్స్ ఎలక్ట్రిసిటీ పారిశ్రామికాభివృద్ధికి వినియోగ
11-40 a.m. మయ్యేపుడు మన రాష్ట్రములో 23·03 కిలోవాట్స్ విద్యుచ్ఛక్తి ఎందుకు వినియోగించ బడుతున్నది ? మనకు ఫస్ట వనరులను పుపయోగించుకోలేకపోతున్నాము, ప్రజలను పుపయోగించుకోలేకపోతున్నాము. దేశము మొత్తం మీద వున్నటువంటి ప్రజలకు చెప్పకపోయినంటే ఆంధ్ర ప్రజలు కష్టాన్ని ఫలితానికి తీసుకురాలేకపోతున్నారు. ఇది దురదృష్టకరమైన విషయం. దేశములో మనది 8 శాతం జనాభా వుంటే కేంద్రం పెట్టుబడిలో 3·7 శాతం వుంది అంటే ప్రభుత్వం లోకువై పోయింది. మీరు లోకువ అయినప్పుడు ప్రతిపక్షం రక్షించాలా ? దేశమంతా మీ పార్టీ పరిపాలన చేస్తుంది అన్నప్పుడు సక్రమంగా పాలనచేస్తుంది అన్నప్పుడు కేంద్రం మీ నాయకత్వం క్రింద పుష్టిపుడు ఎందుచేత కనీసం 8 శాతం సాధించలేకపోయారు. ఎందుకంటే రాజకీయ ఒత్తిడి, పదవీ వ్యామోహం, స్వార్థం, స్వప్రయోజనాలు వుండి న్యాయం, ధర్మం, ప్రజలనుకాపాడే ప్రయత్నం లేదు. ఏ అంశములో చూచినా, నెల 15 రోజుల నుండి యిక్కడ పాల్గొంటున్నాను, ప్రతిపక్షములోని మనుష్యులను కొనుక్కోవడం, మీ పక్షములోకి గుంజుకోవడం ప్రధానమైంది. అందుకని రాష్ట్రం యొక్క శక్తిసామర్థ్యాన్ని పుపయోగించుకొని చరిత్రను ఆధారముచేసుకొని భారతదేశములో కీలకస్థానములో వున్నటువంటి పరిశ్రమం యొక్క ఐశ్వర్యాన్ని కాపాడుకోలేదు. అంటే దానికి నేరస్థుల క్రింద పరిగణిస్తున్నాము. ఏ రాష్ట్రంలో పోల్చిచూచుకున్నా మనం వెనుకబడివున్నాం, పశ్చిమ బెంగాలు కంటే వెనుకబడి వున్నాం, గుజరాతు కంటే, మహారాష్ట్రకంటే వెనుకబడి వున్నాము. ఈ దుస్థితిలో ఎందుకు వున్నాము ? పరిశ్రమలు అనేవి దేముడిచ్చిన వరం కాదు, మనుష్యులు సాధించినటువంటి శాస్త్రీయ టెక్నాలజికల్ విజ్ఞానం. దానిని నిరుపయోగం చేశారని హెచ్చరించవలసి వుంటుంది. పోతే లోతుగా వెళ్ళవలసిన అవసరం లేదు. సమర్థులైనటువంటి ప్రజలు వున్నారు, పని చేసే పుద్యోగబృందం వుంది, అయినా వాటిని వమ్ము చేసే విధానము పాలకవర్గం వహించింది. మంత్రిగారు తెలిపారు, ఆనేక ఏజన్సీలుఏర్పడినవి. ఎగ్జిక్యూటివ్ ఏజంట్లు అవ్వమాట. ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు ఒక ఎగ్జిక్యూటివ్ ఏజంటు అవ్వమాట. వారు పాలసీ నిర్ధారణ చేస్తున్నారు, డైరక్టుగా మీరు నిర్ణయించే బదలు మీ కీలుబొమ్మలు నిర్ధారణ చేస్తున్నారు. శాసనసభ ముందు చర్చించి లోతుపాతులు ఆలోచిస్తున్నారా ? ఆంధ్ర ప్రదేశ పారిశ్రామిక అంతర్వ్యవస్థ సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ చర్మ పరిశ్రమల అభివృద్ధి సంస్థ, చేనేత, జౌళి పరిశ్రమ శాఖ డైరెక్టరు పరిశ్రమల శాఖ డైరెక్టరు, యివి అన్ని నిర్వహిస్తున్నప్పుడు ఈ సంస్థలు సక్రమంగా పని చేస్తున్నాయా, ఆ సంస్థల యొక్క బాధ్యతను నిర్వహించారా, ఏవో యినిస్టీట్యూషన్స్ తయారుచేసి వ్యక్తుల ఆధీనములో

వుండే నిర్వహణ సాగే విధంగా చేశారు గాని శాసనసభకు బాధ్యత వహించవలసిన ఎగ్జిక్యూటివ్ హెడ్‌గా మినిస్టరు ఫర్ యిండస్ట్రీస్ బాధ్యత వహించే దశలో లేకుండా తన కీలుబొమ్మలను నియమించి వ్యవహారం చేయడం వల్ల దేశములో వున్నటువంటి నేర్పరితనము ముందుకు రాదు. ఈ సంవత్సరం ఎంత కేటాయించారు ? 11,55,86,000. ఈ డబ్బు ఏమి సరిపోతుంది, డిపార్ట్‌మెంటును తోమడం తప్ప, పరిశ్రమల అభివృద్ధికి అనేకసోర్సెస్ నుండి డబ్బు సంపాదించే విధానానికి పూనుకోవాలి. కేటాయించిన డబ్బు చాలా తక్కువ. పరిశ్రమల గురించి ఎక్కువ కష్టపడాలి. మనము చేయలేకపోతున్నాము, ప్రైవేటు యిండస్ట్రీస్‌ను కూడా ప్రోత్సహించలేని పరిస్థితివుంది. కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ వుంది, చాలా ప్రధానమైనటువంటిది. కాకినాడ లని కాదు, ఎరువుల ఫ్యాక్టరీ. లటువంటి ఎరువుల ఫ్యాక్టరీ రాష్ట్రానికి వుపయోగం అన్న తరువాత సదుపాయాలు వున్న మీదట కాకినాడ అన్నారు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పడం తప్ప త్వరగా అభివృద్ధి చేయడానికి పూనుకోవడం లేదు. అది ఏ స్టేజీలో వుందని ప్రతిసారీ లడుగుతున్నాము. ప్రజలు ఎన్నుకున్న మనిషిగా అడుగుతున్నాము, ఎరువుల ఫ్యాక్టరీ బాగానే వుందని చెబుతున్నారు మీకు వున్నటువంటి యిబ్బంది ఏమిటి? ఎందుచేత కార్యక్రమాలు అభివృద్ధి కావడం లేదు. ఎందుచేత దాని గురించి సలహాలు తీసుకోడానికి పూనుకోవడం లేదు. స్థానిక లెజిస్లేటరు సలహాలు లక్కర లేదా ? కన్సల్టేటివ్ కమిటీ వుంది. దానిలో ఆ విషయం చర్చకు తెచ్చినప్పుడు దానికి సమాధానం లేదు. ప్రాజక్టు క్లియరెన్స్ కమిటీ ప్రాజక్టు త్వరగా అమలు చేసే దృష్ట్యా నియమిత కాలములో సమావేశం అవుతుంది అంటే ప్రాజక్టు వస్తుందా ? ఏ దశలో వుందో చెప్పాలి. ఈ ప్రాజక్టు ప్రగతి గురించి సమీక్ష చేయాలి చారిత ప్రభుత్వం త్వరగా ఏమి జరుపుతున్నదో అక్కడ వుండేదానియొక్క కార్యక్రమం గురించి దీనిలో నిక్షిప్తంచేయకుండా అస్పష్టంగా వివరించడం హాస్యాస్పదంగా వుంది. ఇది సూర్యుని వెలుగు చూడలేని కేంద్ర రంగములో ప్రభుత్వం నిర్వహించే స్టీలు ప్లాంటు ప్రైవేటు రంగములో నిర్వహించ వలసినవి అన్ని చచ్చిన దశలో వున్నని. ఇందులో యివి అన్ని చెప్పారు. యిన్ని కోట్ల ప్రజలలో ఈ ఫ్యాక్టరీలలో ఎంతమంది వున్నారు. 3,34,218 మాత్రం వున్నారు. ఫ్యాక్టరీలో కార్మికులు, ముడిపదార్థాలతో వస్తువులు తయారుచేసి ప్రజల అవసరాలు తీర్చే. ఈ రంగము దీర్ఘకాలంగా నిర్లక్ష్యం ఆ ఫ్యాక్టరీలలో పనిపాటలు చెప్పించారు [illegible], పరిశ్రమల నిలదొక్కుకోవడంలో శ్రద్ధ లేదని చెప్పవలసి వుంటుంది. [illegible] 1970 లో 310 లక్షల కె. జీల స్పిన్నింగ్ అయితే 73 లో 2 8 లక్షలు అయింది పడిపోయినది. జ్యూట్ మాత్రం కొద్దిగా యింప్రూవ్ అయింది. కాటన్ లూమ్స్ 373 లక్షల మీటర్లు మూడు సంవత్సరాల క్రితం అంటే యిప్పుడు 375 లక్షలు అయినది. కొద్దిగా పెరిగింది. సిగరేట్లు ఉత్పత్తి పడిపోయింది. 1970 లో 1357 కోట్లు తయారు అయితే 73 లో ప్రభుత్వ లెక్కల ప్రకారము 1346 కోట్లు తయారు

అయినవి అంటే ఆ ప్రొడక్షన్ కూడా పడిపోయింది. కాటన్, కాటన్ గూడ్స్, జ్యూట్, యార్న్, రేయాన్, లీకర్స్, కెమికల్స్, ఫర్టిలైజర్స్, మిషనరీ టూల్స్, సిమెంటు, కోల్ జనరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటి, బేరియం కెమికల్స్ వీటి ఉత్పత్తి చాలా తక్కువగా వుంది. పరిశ్రమల అభివృద్ధి అనేది లేదు. నెంబరు ఆఫ్ రిజిష్టర్డ్ ఫ్యాక్టరీస్ పెరగలేదు. కేపిటల్ కూడా ఎక్కువ కాలేదు ఫిక్స్‌డ్ కేపిటల్ కొద్దిగా పెరిగినప్పటికి వర్కింగ్ కేపిటల్ తరిగింది. 67 లో 110.5 కోట్లు వుంటే రాను రాను తగ్గిపోయింది. ఏ పద్ధతిలో చూచినప్పటికి ఈ పరిశ్రమల రంగం చాలా అధ్వాన్న స్థితిలో వుంది. ఈ పరిస్థితి పునర్విచారణ చేయాలి. ఎక్కడ లోపం వుందో చూడాలి, సమర్థవంతమైన మనుష్యులు కావాలి. ఈ శాసనసభను కాన్ఫిడెన్సులోకి తీసుకోవాలి. ఉన్న విషయాలు వున్నట్లు చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి అసమర్థులు, స్వార్థపరులు అధికంగా లేకుండా సమర్థవంతులు, దేశాభివృద్ధికి ముందుకు తీసుకుపోయేవారిని పెట్టవలసి వుంటుంది. ఒక సందర్భములో ఫ్యాక్టరీ డెవలప్‌మెంటు ఏజన్సీ అన్నారు. అందులో ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వున్న మనుష్యులు వున్నారా, వుంటేనే అభివృద్ధి అవుతుంది. ప్రభుత్వ యంత్రాంగానికి ప్రభుత్వానికి మధ్యన ఘర్షణ వుంటున్నది. అసమర్థులు, స్వార్థపరులు ఎక్కువగా వుండడం వల్ల లాభములేదు, వారిని తగ్గించి సమర్థులైనవారికి బాధ్యతలు అప్పగించి తద్వారా రాష్ట్రానికి కీలకమైన పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. రాష్ట్రములో కావలసిన లేబరు శక్తి, కావలసిన వనరులు, సహజమైన సంపద వున్నమీదట వాటిని ప్రోత్సహించకుండా వుంటే నేరం అవుతుంది. అది దేశానికి మంచిదికాదు.

11-50 a.m. కనుక ఇదే పాలసి మాకు ఉంది పాస్ అవుతాయి మంత్రుల సంఖ్య నాలుగయిదుకు పెంచుతాము. ప్రతిపక్షాలలో ఉన్నవారిని కీలుబొమ్మలుగా ఉపయోగించుకుందామని అవడం పరిణయిన పద్ధతికాదు. రాష్ట్రంలో వున్న వనరులను అవకాశాలను వినియోగించి రాష్ట్రమును అభివృద్ధి చేయడానికి సంకుచిత భావాలు లేకుండా ప్రవర్తించాలి. నిజం గుర్తించాలి. రాష్ట్ర అభివృద్ధికోసం వాస్తవం చెప్పాలి. అది హిపోక్రసి అంటారు. వాస్తవ విషయాలు చెప్పాలి. భయం లేకుండా పరిదిద్దాలని కోరుతున్నాను. మన పయిన బాధ్యత ఉంది. చరిత్ర మన పయిన తీర్పు యిచ్చే పరిస్థితులు ఉన్నాయి. బసిరెడ్డిగారు వారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో నాకు తెలుసు. మన సంపద సద్వినియోగం కావడానికి మన రాష్ట్రం పరిశ్రమికంగా అభివృద్ధి కావాలి. అది ఏమంతకష్టం కాదు. చాలా సులువు. మన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయాలు గమనించి మనకున్న వేర్పరితనం ఉపయోగించి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు లీసుకొని పోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. బసిరెడ్డి:— మాడమ్ చైర్మన్, చాలమంది సభ్యులు ఈ పరిశ్రమల శాఖ మీద మాట్లాడారు. చాలా నిర్మాణాత్మకమయిన సూచనలు చేశారు. అందుకు వారికి

నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సి. వి కె. రావుగారు వాస్తవిక విషయాలు చెప్పాలని హెచ్చరిక చేశారు నేను చెప్పేవి అన్ని వాస్తవిక విషయాలే. గతంలో మన పారిశ్రామికాభివృద్ధి తగినంతగా జరగలేదు. దానికి కారణాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా మనకు ఇరిగేషను ప్రాజక్టులకు పవరు ప్రాజక్టులకు హెచ్చుగా డబ్బు కేటాయించే లవణం కలిగింది. నాగార్జునసాగరు ప్రాజక్టుకాని వేసెక్ ప్రాజక్టుగా తీసుకుని ఉంటె ఇబ్బందులు ఉండేవికావు మన రాష్ట్రంలో ఇలాంటి ఉండకూడా అనుకున్నంత పారిశ్రామికాభివృద్ధి జరగలేదు కనుక రాష్ట్ర ప్రభుత్వం సత్వర పారిశ్రామికాభివృద్ధి చేయాలని కృతనిశ్చయంలో ఉంది లంచము వాతావరణం బాగా వుంది. Then we have good political stability, and . . .

Sri C. V. K. Rao.— The less you talk about 'political stability,' the better.

శ్రీ పి. బసిరెడ్డి:—విద్యుచ్ఛక్తి సరఫరా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకంటె మన రాష్ట్రములో మెరుగ్గా ఉంది. చాలామంది ధనవంతులు తమ సంపదను పరిశ్రమలలో పెడితె భద్రంగా ఉంటుందని రియలైజేషన్‌ను ఎచ్చారు భూస్వాములు ముందుకు వస్తున్నారు కంట్రాక్టర్లు ముందుకు వస్తున్నారు. వర్తకులు ముందుకు వస్తున్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ఎవరూ రాజాలేదని అన్నారు. కాని అది వాస్తవంకాదు. ఇతర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తున్నారు వివరాలు తరువాత మనవి చేస్తాను. ఇంకా ఉద్యోగాలలో ఉన్నవారుకూడా కొందరు ఉద్యోగాలు వదలి చాలామంది పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తున్నారు. చదువుకున్న కొన్నికాట్సు, ఇంజనీరింగు గ్రాడ్యుయేటులు, ఐ. టి. ఐ. చదివినవారు చాలామంది ఉద్యోగాలు దొరకలేదనే రియలైజేషను ఉన్నవారు సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీముద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోడానికి ముందుకు వస్తున్నారు సబ్సిడికూడా ఏర్పాటు చేయబడింది 14 జిల్లాలు మినహబడిన జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి పరిశ్రమలు ఏర్పాటుచేసుకునే వారికి సబ్సిడి ఇన్‌సెంటివ్ ఇస్తున్నారు. ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి కృతనిశ్చయంతో ఉంది వాతావరణంకూడా బాగా ఉంది. రెండు మూడు సంవత్సరాలలో పారిశ్రామికాభివృద్ధి చాలా బాగా ఉంది. దీనిలో మాకు ఏమి సంశయంలేదు నారాయణరెడ్డిగారు మనకు ఇండస్ట్రీయల్ పాలసి ఉండాలన్నారు. మన పాలసీ కేంద్ర పాలసికి అనుగుణంగా ఉండాలి. మన ఎనరులు మన రాష్ట్రపరిస్థితిని బట్టి కేంద్ర పాలసికి మన పాలసి అనుగుణంగా ఉండాలి. ఆ పాలసిని మనం అమలు చేయవలసి ఉంది. ఇప్పుడు మన రాష్ట్రంలో అనేక వనరులు ఉన్నవి. ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీస్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాము. మినరల్ బేస్డ్ ఇండస్ట్రీస్‌కు మన రాష్ట్రంలో స్థానికంగా దొరికేవాటికి ప్రాధాన్యం ఇస్తున్నాము. కొన్నికాట్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాము. బాగా అవకాశాలు ఉన్నవాటికి కేంద్ర పాలసీ ప్రకారంగా మన స్థానిక పరిస్థితులు చూచి ఒక పాలసి ఏర్పాటు చేశాము. దానికి సంబంధించి డిపార్ట్‌మెంటును

కూడా స్టీమ్‌లైను చేయాలని సభ్యులు సూచించారు. అది చాలావరకూ జరిగింది ఇంతకుముందు ప్రపంచిన్న వనికి డైరెక్టరేట్ చుట్టూ తిరుగవలిసివచ్చేది, ఇప్పుడు అయిదు జోన్లు ఏర్పాటు చేశారు. ప్రతి రాష్ట్రానికి ఒక రీజనల్ డెవలప్‌మెంటు ప్రింద స్టాఫ్ ఉంది. ప్రమోషనల్ వింగ్ ఉంది. డిస్ట్రిక్టులలో కూడా డిప్యూటి డెవలప్‌మెంటు ఆఫీసును టెక్నికల్ ఆఫీసును ఏర్పాటు చేశాము. అసిస్టెంటు డైరెక్టరు టెక్నికల్‌వారు ఉన్నారు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు ఉన్నారు. వారికి అధికారాలు ఇవ్వబడ్డాయి. ఇంతకుముందు రిజిస్ట్రేషను చేయాలంటె అయిదారుగురు అథారిటీస్ దగ్గరకు పోవలసి ఉండేది స్మాల్ స్కేల్ పరిశ్రమలు రిజిస్ట్రేషను చేయాలంటె అయిదారుగురు అథారిటి దగ్గరకు పోవలసి వచ్చేది. హౌల్టు డిపార్టుమెంటు, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను, ఎలక్ట్రిసిటీ బోర్డు వగైరా 5, 6 అథారిటీను దగ్గరకు పోవలసి ఉండేది. చాలా అలస్యం జరిగేది. అందువల్ల డిస్ట్రిక్టు లెవెల్ కమిటీలు కలెక్టర్సు అధ్వర్యాన ఈ అధికారులలో వేసాము. ఒక నెల లోపల రిజిస్ట్రర్డు అప్లికేషనులన్ని పరిష్కారం కావాలి. లేకపోతే ఆ కమిటి తగిన చర్య తీసుకొంటుంది. అదే రకంగా స్టేట్ లెవెలులో మీడియం స్కేలు, లార్జి స్కేలు, పరిశ్రమల క్లియరెన్సుకు ఒక హైపవర్ కమిటీ పరిశ్రమ చుంటి అధ్వర్యాన ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలు క్రమంగా మీట్ అవుతూ వస్తున్నాయి. తరువాత ఎలక్ట్రానిక్సు డెవెలప్‌మెంటు హైపవర్ కమిటీ కూడా ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్పొరేషను మేనేజింగు డైరెక్టర్సు ఒక బ్యాచ్‌గా పబ్లిక్ అండర్ టేకింగ్సు మేనేజింగు డైరెక్టర్సు ఒక బ్యాచ్‌గా ప్రతి నెల వారో మీట్ అవుతున్నారు. ఒక నెల వారితోను, ఒక నెల వీరితోను మీట్ అవుతున్నారు. తరువాత వారి ప్రాబ్లమ్సు అక్కడ చర్చించ బడతాయి. అక్కడే కొన్ని నిర్ణయాలు తీసుకోబడతాయి. ఈ రకంగా కోఆర్డినేషను కూడా జేయడం జరిగింది. స్ట్రీమ్‌లైను చేయడం జరుగుతూ ఉంది. డిపార్టుమెంటులో కూడా చాల మార్పువచ్చింది. పాతగా ఉన్న అంవాట్లను మార్చుకోవాలని నేను ఈ శాఖను చేపట్టి నప్పటినుంచి చెబుతూ వస్తున్నాను. ఇంతకుముందు పరిశ్రమలు పెట్టేవారు మీ దగ్గరకు వచ్చేవారు, ప్రస్తుతం ఆ ప్రయివేటు లేకుండా పారిశ్రామికాభివృద్ధి సత్వరంగా పాపించాలంటే మీరే పరిశ్రమలు పెట్టేవారి దగ్గరకు పోయి వారికి ప్రిమ్సు యిచ్చి మీరు వారి ప్రాబ్లమ్సును పరిష్కరించి వారికి సహాయము చేయాలని చెప్పాను. వారి దృక్పథంలో మంచి మార్పు వచ్చింది. It is appreciated even by the outsiders. That is one of the reasons why the outsiders are coming to our State to establish industries. ఈ పబ్లిక్ అండర్ టేకింగ్సులో కొంతమంది చోటా జమీందార్లుగా తయారైనారని, ప్రభుత్వానికి వారిపైన ఎటువంటి కంట్రోలు లేదని చెబుతున్నారు. అది వాస్తవమైన విషయం కాదు. ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయి వారిని క్రమం చేయడానికి. They can also issue directive regarding the conduct of business of the affairs of the Company. వారి ఎజండా,

12-00 noon

వారి మినిట్స్ క్రమంగా గవర్నమెంటుకు పంపించాలనే ఏర్పాటు చేసాము. అది జరుగుతున్నది. వాటిని స్క్రూటినైజ్ చేసేవానికి కొన్ని రయూల్స్ చేసాము. గవర్నమెంటుకు వాటిపై కంట్రోలు లేదు, అవి సరిగా పంక్షను చేయడం లేదని అనడం న్యాయం కాదు. పోయిన సంవత్సరం మన పబ్లిక్ అండర్ టేకింగ్స్ లన్ని లాభాలు సంపాదించాయి. ఈ సంవత్సరం అన్నీ కూడా ఎక్కువ లాభాలు సంపాదిస్తున్నాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరి లంతకుముందు చాలా బాగా పని చేసింది. పోయిన సంవత్సరం కరువు కారణాలవల్ల నష్టం వచ్చింది. ఈ సంవత్సరం లక్కడ వర్షాలున్నాయి. ఆ ఫ్యాక్టరి కూడా ఈ సంవత్సరం మంచి లాభాలు పొందుతున్నది. All our public undertakings in the State are functioning very well and we can be really proud of it. లక్కడ నారి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారనే దానికి సరైన ఆధారాలు లేవని నేను వినయంగా మనవి చేస్తున్నాను, పబ్లిక్ అండర్ టేకింగ్స్ గురించి చేసిన విమర్శ లంతి ఆధారభూతం కాదని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రానికి సంబంధించిన ఈ పారిశ్రామిక వనరులను గురించి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక టీమును పంపి సర్వే చేశారు. కాబట్టి అంతా సర్వే చేయబడింది. ఇండస్ట్రీను డైరెక్టరేటులో 10 సంవత్సరాలుగా పేకరించిన సమాచారాన్ని వీరు చూసి జిల్లాల వారిగా స్కీమ్సు రయారు చేశారు. ప్రతి జిల్లాలోను వచ్చే 2, 3 సంవత్సరాలలో కనీసం 2 మేజర్ ఇండస్ట్రీను అయినా ఏర్పాటు చేయడానికి అవకాశాలు ఉన్నాయి. తరువాత ఇంటెన్సివ్ కాంపైన్సు కూడా ఈ సమాచారంపైన ఆధారపడి లన్ని జిల్లాలలో జరుపుతున్నాము. ఇప్పటికి 9 జిల్లాలు అయినాయి. ఈ నెలలో ఇంకో 2 అవుతున్నాయి. నవంబరు నెలాఖరుకు అన్ని జిల్లాలలో పూర్తి చేస్తున్నాము. ఇప్పటికి 1000 కు పైన ఈ యూనిట్సు క్లియర్ చేయడం జరిగింది ఇంటెన్సీవ్ కాంపైన్ఎల్లా. ఇంకా 10, 12 జిల్లాలు ఉన్నాయి. కాబట్టి ఇంకా ఎక్కువగా క్లియర్ చేసే అవకాశాలు ఉన్నాయి, అవి ఒకరు, ఇద్దరు పోయి చేసేది కాదు, ఒక టీమ్ ఆఫ్ టెక్నికల్ ఆఫీసర్సు A team of technical advisers and representatives of Financial Institutions representatives on the Directorate and other Research Institutions. వీరు అంతా కలసి ఒక వారం పని చేసి అక్కడ స్కీమ్సు అన్నీ తయారు చేసి ఎంతర్ ప్రెన్యూర్సును పిలించి పైచేసి అక్కడికక్కడే శాంక్షనుచేయడం జరుగుతున్నది. అందువల్ల మాకు పాలసి లేదనుకొనడం యదార్థమైన విషయం కాదు. జిల్లాల వారిగా సర్వేపైన ఆధారపడి స్కీమ్సు తయారు చేయబడ్డాయి. తరువాత లార్జి స్కేలు అండ్ మీడియం స్కేలు ఇండస్ట్రీను గురించి నేను మనవిచేస్తాను ఈ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను 70 లెటర్సు ఆఫ్ ఇంటెంటు సంపాదించారు. అందులో 1973 లో 36 సంపాదించారు. వచ్చే 3 సంవత్సరాలలో సుమారు 200 కోట్ల రూపాయలు మనకు ఈ పైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు నుంచి వచ్చే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఈ ప్రోగ్రాంవల్ల ఈ సెంట్రల్ పైనాన్షియల్ ఏసిస్టెన్సు పంపాదించడంలో we are likely to be the foremost State by the end of the next three years.

* We have been getting only 4%. It will be anything between 15 to 20% this year. So, that is also an indication of the progress we
12 10 p.m. have made in the industrial sector. Then our Industrial Development Corporation and the State Financial Corporation are the foremost in the country. ఈ రెండు మూడు ఏండ్లలో సుమారు 300 కోట్లు పెట్టుబడి అయ్యే పరిశ్రమలు ఏర్పడ్డాయి, అన్ని బిల్డింగ్‌లో స్కీములు చేపట్టబడ్డాయి. They are at stages of implementation and some of them, about 12 are ready to go into production. So in the next two or three years, every District will have atleast two major industries and then the ancillary industries also. ఐదారు ఏన్సిలరీ ఇండస్ట్రీస్‌కూడ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. పబ్లిక్ అండర్‌టేకింగ్స్ ఏన్సిలరీ ఇండస్ట్రీస్ కూడ ఏర్పాటుచేయటం జరిగింది. ఈ సందర్భములో ఒకటి విషయం నా. సభ్యులు గమనించవలసినది ఏమిటంటే — ఈ సంవత్సరం 70 లక్షలు సబ్సిడీ డిస్బర్స్ చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు అందులో 61 లక్షలు మనకు ఇచ్చినారు. ఈ మార్చి ఆఖరు లోపల ఇంకా 30 లక్షలు మనం క్లియర్ చేసే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఒక కోటి రు.లు మనం సబ్సిడీ ఎంపిమ్మన్నాము, ఇంతకుముందు సంవత్సరం— 73 లో సబ్సిడి మనం సంపాదించింది 3 లక్షలు. ఈ సంవత్సరం కేంద్రం నుండి కోటి రూ.లు సబ్సిడీ సంపాదిస్తున్నాము, అది సుమారు 15% of the total subsidy the Government of India will disburse to the various States in the country. In that respect we will be the foremost in the country. So we would earn so much subsidy. That is an indication of the work done in the State during the current year. Then we have obtained, as I have already stated, small-scale and large-scale industries in all the Districts and in the next two or three years, there will be atleast two major industries in every district and then there will be scope for establishing the ancillary industries. Then 1 crore subsidy and afterwards in the next two years, we will be earning Rs. 200 crores. Later we will be getting Rs. 200 crores financial assistance from the Financial Institutions. It is unprecedented. పరిశ్రమల అభివృద్ధి జరుగలేదని చాలామంది సభ్యులువిమర్శ చేసినందుకు ఇది నా సమాధానము, ఫర్టిలైజర్ ప్లాంట్ గురించి సి. వి. కె. రావుగారు కొన్ని సలహాలు ఇచ్చినారు, ముఖ్యముగా రామగుండం ప్లాంట్ 75 లో ప్రొడక్షన్‌లోకి వెడుతుంది, ఈ సంవత్సరం కూడ 25 కోట్ల రూ.లు కేంద్రం కేటాయించినారు, కాకినాడకు సంబంధించిన ఫ్యాక్టరీ – షావాలీన్‌వారు అక్కడ పెట్టాలని చాలా ఉత్సాహంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ వారికి తగిన సహాయం చేసేదానికి అన్ని రకాలవారికి వాగ్దానం చేయటం జరిగింది, దానికి తగిన పనులు కూడ తీసుకొంటున్నాము, కాని, అక్కడ ఉన్నది ఒకటే సమస్య, పోర్ట్ డెవలప్‌మెంట్. దానికొరకు కేంద్రంమీద వత్తిడి తెస్తున్నాము. ఎన్నో ఉత్తరాలు వ్రాస్తున్నాము, ప్రైమినిస్టర్ గారికి కూడ [illegible] జరిగింది, మేము ఖుద్ద పోయి పోర్ట్ డెవలప్‌మెంట్ విషయమై చర్చ తీసుకోవలసిన అవసరం ఉన్నది, కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్ గురించి

వస్తావని జరుగుతుంది, మనకు 8 కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలు ఉన్నవి మూడు ఎన్ ఫ్యాక్టరీలు ప్రారంభ ప్రొడక్షన్‌లోకి పోవడానికి ఈ ఏడు, ఇంకా 12 లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ ఉన్నవి వాటిని కూడా ఎక్కడ ఎక్కువ ఇవ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుంది. హిందుపూర్‌లో అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌వారు దానిలో పాల్గొనియున్నారు. ఎగ్రో ఇండస్ట్రియల్‌వారి కారణంగా ఎంతో ఎక్కువ మందికి ఉపాధి మరియు అవకాశం ఉంది. సిమెంట్ ఫ్యాక్టరీని గురించి కూడ ప్రస్తావన చేయడం జరిగింది. ఇప్పుడు సిమెంటు ఫ్యాక్టరీలు మనకు ఆరు ఉన్నవి ఎక్కడ ఫర్టిలైజర్ కార్పొరేషన్‌వారు 3 లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ ఇచ్చినవి అందులో ఎందానికి మెషినరీ ఆర్డర్ చేసినారు. రాండూరు సిమెంట్ గురించి కూడా ఇంటెంట్ ఇస్తామని చెప్పినారు. అవి వాయిదాపడినవి ఎన్నడు ఇవ్వడికాదు. వేయి ఉత్తరాలు వ్రాశాము. వాటికి ప్రత్యుత్తరం ఎన్నింది. కొంత ఆర్డినెన్సులు ఇబ్బందులున్న వారు ఈ సంవత్సరం ఎక్కువ పని చేయలేకుండా పోయారుకాని, ఎవరిని వదులుకొను ఉద్దేశ్యము లేదు. వదులుకోరు. ఇంకా ఐదు ప్రపోసల్ లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ వచ్చాయి రెండు అనంతపురం జిల్లాలో, 2 తెలంగాణాలో, ఇంకొకటి— ప్రపోజల్ లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ కూడ వచ్చింది. We are the foremost in the country as regards cement production, even in sugar production సిమెంట్ ఫ్యాక్టరీలు గురించి మేము తగు శ్రద్ధ తీసుకొంటున్నాము. ట్రెయినింగ్ సెంటర్స్ విశాఖపట్నంలో, హైదరాబాద్‌లో, తిరుపతిలో కూడ ఏర్పాటుచేసేదానికి చర్యలు తీసుకొంటున్నాము కేంద్రం ఎక్ ఫార్మింగ్ టెక్నాలజీస్ సెంటర్ హైదరాబాద్‌లో పెట్టేదానికి ఒప్పుకొన్నారు. దానికి ఒక బిల్డింగ్‌ను ఏర్పాటు చేసుకోవటం జరిగింది. ఆ కార్యక్రమంకూడ సత్వరంగా జరుగుతుంది. మేము ఎంప్లాయిమెంట్ ట్రెయినింగ్ కూడ ఎంప్లాయీస్‌కు ఇవ్వటం జరుగుతున్నది. ప్రొడక్టివిటీ కౌన్సిల్‌కు ఇంతవరకు ప్రభుత్వం ఎంతో సహాయం చేయలేదు, ఈ సంవత్సరం 50 వేలు వారికి సహాయం చేసినాము. వారు ఇక్కడ ఇండస్ట్రీస్ ఇంటర్‌ప్రినర్స్‌కు తగిన కన్సెల్ టెస్ట్ సర్వీసు, టెక్నాలజికల్ సర్వీసు చేస్తున్నారు. వారు ఈ రెండు ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్ పరిశ్రమలో ఉన్నవారికి ఏర్పాటుచేసినారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ ట్రెయినింగ్ ఎం. బి. ఎ. ట్రెయినింగ్.

Smt. J. Iswari Bai —How many years training?

Sri P. Basi Reddy —Three years evening classes to enable the employees to undergo training. అందువల్ల ఈ లెదర్ కార్పొరేషన్—ఇన్‌ప్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారికి కావలసిన డబ్బు— మార్జినల్ మనీ— ప్రభుత్వం వన 12-20 p.m.
కూర్చినది. వారు ప్రహ్మాండమైన ప్రోగ్రామ్ వేసుకొన్నారు, నెక్స్ట్ రెండు సంవత్సరాలలో 50 యింటస్ట్రియల్ ఎస్టేట్స్, 5 యిండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాస్ ఏర్పాటు చేసేదానికి కూడ వారికి అవకాశాలు ఉన్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌కు ఎక్కువ

ప్రాముఖ్యత యిస్తున్నాము. వారికి కావలసినంత డబ్బు యిస్తున్నాము. అందువల్ల యిన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీకి సంబంధించి ఎంత విస్తృతంగా ఎంత సత్వరంగా చేయవలెనో అంత సత్వరంగా చేయుడం జరుగుతుంది. ఇప్పుడు డబ్బు వనరులు ప్లాన్ ప్రొవిజన్ చాల తక్కువ అన్నారు, బడ్జెట్ పెరిగింది కాబట్టి 2.9 పర్సంట్ అయింది. కాని గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఏమి తగ్గించలేదు. ప్లానింగ్ కమిషన్ వారు మేము ఎంత ప్రయిత్నం చేసినా అంతకంటె ఎక్కువ చేయలేదు. వారు యిరిగేషన్‌కు పవర్ ప్రాజెక్ట్సుకు ఎక్కువ ప్రాముఖ్యత యిస్తున్నారు. దేశ క్షేమం దృష్ట్యా, దేశ అవసరం దృష్ట్యా అది మనం కాదనలేము. దానికితోడు పిక్స్ పాయింట్ ఫార్ములా నుంచి రు. 18 కోట్లు మనకు వచ్చినది ఈ సంవత్సరం. అందులో రు. 4 1/2 కోట్లు పరిశ్రమలకు యిచ్చినారు. ఇండస్ట్రియల్ ట్రస్ట్ ఫండ్ ఆఫ్ తెలంగాణ. అందులో నుంచి ప్రతి సంవత్సరం 85 లక్షల రూపాయలు వచ్చే 5 ఏండ్లు విడుదల చేసేదానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. ఈ సంవత్సరం 85 లక్షలు విడుదల చేసినది. అయితే ఆ రు. 85 లక్షలు తెలంగాణాలో ఖర్చు పెడుతుంది.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్): — హైదరాబాద్ జిల్లా వికారాబాద్ తాలూకాలో 15 సంవత్సరాలు అవుతున్నది 30 క్వార్టర్స్ యిండస్ట్రియల్‌కు కట్టినారు. ఇంతవరకు దానిలో ఏమి పెట్టలేదు గవర్నమెంట్. ప్రతి సంవత్సరం రు. 10, 12 వేలు మెయిన్‌టెనెన్స్‌కు రంగులకు అవుతున్నది. ఇప్పుడు అయినా పెట్టదలచుకొన్నారా? ఈ సంవత్సరం అయినా ఏదైనా ఫ్యాక్టరీ ఫ్టార్ట్‌చేసేదానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. బసిరెడ్డి :—దానిని గురించి విచారించి తగిన చర్య తీసుకుంటాను We are not allowing any industrial Es ate to go a waste.

శ్రీ వి. బి. తిరుమలయ్య :—కంప్లీట్‌గా కట్టి ఉన్నాయి. అందులో ఓపెన్ చేసినట్లు ఉంటే నడుస్తుంది గదా?

శ్రీ పి. బసిరెడ్డి :—నేను దానికి సత్వరంగా చర్య తీసుకుంటాను అని చెప్పాను. ఇంకా యిండస్ట్రీస్ కొరకు ఆర్థిక వనరులు సంపాదించేదానికి ప్రయత్నం చేస్తున్నాము. తిరువతి దేవస్థానం నుంచి ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. దానిని అధిగమించేదానికి ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు అయితేనేమి, ప్రభుత్వం అయితేనేమి సత్వరం పారిశ్రామికాభివృద్ధి సాధించేదానికి కృతనిశ్చయంతో ఉన్నాము. అన్‌ఎంప్లాయిమెంట్ ప్రాబ్లెమ్ మన రాష్ట్రంలో చాల ఆధ్వాన్నంగా యున్నది. మనం సత్వరం పారిశ్రామికాభివృద్ధి సాధిస్తే తప్ప ఆ అన్‌ఎంప్లాయిమెంట్ ప్రాబ్లెమ్ పరిష్కరించేదానికి వీలు ఉండదు. ఇందులో ఎడ్యుకేటెడ్ అన్‌ఎంప్లాయిమెంట్ కొంత మంది పరిశ్రమలు పెళ్ళేదానికి ముందుకు వస్తున్నారు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ క్రింద. మేము దానికి టాప్ ప్రయారిటి యిస్తున్నాము. I have

instructed the Officers of our Department to give top priority to educated unemployed because it is undesirable and it is not safe to keep these educated unemployed youth for any long time.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అన్‌ఎంప్లాయిడ్ ఎంప్లాయీస్ గురించి స్కీమ్ వేశారు. ఎంతవరకు సక్సీడ్ అయ్యారు. చదువుకొనే వారిగురించి రు. 50 వేలు కేటాయించారు. మూడు సంవత్సరాలు ఈవెనింగ్ కాలేజీలో చదువుకోవాలి. ఈ నాడు చదువుకోనివారికి ఏమి చేస్తున్నారు. ఎంతవరకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీములో ఉత్తీర్ణులు అయ్యారు?

శ్రీ పి. బసిరెడ్డి :—పారిశ్రామికాభివృద్ధి ఈ సంవత్సరం చాల ఎక్కువగా జరిగిందని చెప్పాను. అందువల్ల వారికి ఉద్యోగాలు దొరుకుతాయి. పరిశ్రమలు పెట్టడమే గాక ఈ పరిశ్రమలలో ఉద్యోగాలు దొరుకుతాయి చదువుకొన్న వారికి దొరుకుతాయి. చదువుకోనివారికి దొరుకుతాయి. ఈ సంవత్సరం మనం ఒక కోటి రూపాయలు సబ్సిడీ సంపాదిస్తున్నాము. రు. 200 కోట్లు పచ్చే రెండు ఏండ్లలో మనం పైనాన్షియల్ అసిస్టెన్స్ సంపాదిస్తున్నాము. ఇంతకుముందు 4 పర్సంట్ ఉండినది. It may even now go to 20% out-beating every State in the country. ఈ పరిశ్రమలు ఎక్కువ ఏర్పాటు చేయడంవల్ల చదువుకొన్నవారికి చాలమందికి ఉద్యోగం వస్తుంది. చదువుకోని వారికికూడ వస్తుంది. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ క్రింద టెక్నోక్రాట్, 5 వేల రూపాయలు పెడితే లక్ష రూపాయలు పరిశ్రమ చేసే సదుపాయం కలుగజేసినాము. అందులో సబ్సిడీ ఏరియాలో పెడితే యింకా లాభం ఉంటుంది. ఆ రు. 5 వేలు గాక రు. 10 వేలు చేతికి వస్తుంది. నాన్‌టెక్నోక్రాట్స్ రు 10 వేలు పెట్టితే లక్ష రూపాయలు పరిశ్రమ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ రకంగా చదువుకొన్నవారికి, చదువుకోని వారికి అన్నిరకాల ప్రోత్సాహం చేస్తున్నాము. బ్యాంకుల గురించి ప్రస్తావన చేశారు. క్రెడిట్ స్క్వీజ్ వల్ల కొన్ని యిబ్బందులు ఉన్నాయి. మన రాష్ట్రంలో బ్యాంకులు యింతకుముందువలె గాక బాగా తోడ్పడుతున్నాయి. ఇంటెన్సివ్ కాంపెయిన్స్‌లో వారు పాల్గొంటున్నారు. ఎక్కడికక్కడనే శాంక్షన్ చేస్తున్నారు. I am meeting the Officials of the Banks. I have so far contacted 5 banks and I hope to comple e all the banks within the next one month. I am appealing to them to help these industrialists and to avoid delays and they have been co-ope.ating with them except for one or two banks.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—బ్యాంక్స్ కో ఆపరేట్ చేయడం లేదు. సిండికేట్ బ్యాంక్ యున్నది. కానరీస్‌ను నింపుకుంటారు. వాళ్ల వాళ్లను తెచ్చుకుంటున్నారు. హైదరాబాద్ వారికి, ఆంధ్రప్రదేశ్ వారికి దొరకడంలేదు.

Sri P. Basi Reddy:- When I say they are co-operating cent percent it does not mean that everybody is co-operating. Some have their own difficulties. ఇంతకుముందువలెగాక యిప్పుడు చాల బాగుగా, చాల మెరుగుగా ఉన్నది వారి సహకారం. సెంట్ పర్సంట్ చేస్తున్నారని చెప్పడం లేదు. ఏదైనా బ్యాంకులో ఆలస్యం జరిగితే డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ బ్యాంకుకు పోయి ఎంటర్‌ప్రెన్యూర్స్ తరఫున సహాయం చేస్తున్నారు. I am appealing to the Bank men. Their cooperation improved considerably. I am hopeful that they will improve more. కాబట్టి ఆ బ్యాంకుల ఎసరంలో వారికికూడ నేను హెచ్చరిక చేస్తున్నాను. It is not safe for you or for the country to create troubles to the enterprenuers. So long as the unemployment is not solved, there is every danger to the peace of the country. I have been warning so. ఇంక బైట నుంచి వచ్చినవారిని ఎటాక్ట్ చేయలేదు అంటున్నారు. చాలమంది వస్తున్నారు. షావాలాస్, ఇండియన్ ఆక్సిజన్ వారు, వాల్టాస్, ఫోదార్ ఫామిలీ, టాటాస్, కిర్లోస్కర్, అంబికా మిల్స్, జగజీత్ మిల్స్, తరువాత ప్రైవేటు యిండివి డ్యుయల్స్ కూడ చాల మంది యు. పి. నుంచి, బెంగాల్ నుంచి, మద్రాసు నుంచి వస్తున్నారు. మేము కూడ యిండస్ట్రీస్ కొరకు ఎటాక్ట్ చేసేదానికి యితర రాష్ట్రాలకు పోయే ప్రోగ్రామ్ పెట్టుకొన్నాము. మొట్టమొదట బాయింట్ వెంచర్ చాల పాప్యులర్‌గా ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ చేసినది. Joint Ventures have become very popular. We are also creating Cells to supervise the activities of these Joint Ventures and also activities of the Assisted Companies. తరువాత, చాలామంది ముందుకు వస్తున్నారు. ఇంక, లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారికి కూడ మార్జిన్ మని బాగా— పిక్స్ పాయింట్ ఫార్ములా నుంచి అయిలేనేమి, గవర్నమెంటు నుంచి అయితేనేమి మంచి మొత్తం ఇవ్వబడింది. వారుకూడా లోన్సుకు అప్లయ్ చేశారు— స్కైవాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు. They are going ahead with a massive programme. Already they have opened 9 rawmaterial centres in the districts and by end of May or June, they will be completing all the districts, so that in every district there will be a raw-material centre and thereafter they will also establish marketing centres in all the Districts to eliminate exploitation of the intermediaries. The Leather Corporation will deal with them directly. They will give them the raw-material and they will purchase the products prepared by them and sell them. Then they have already opened 3 training centres in 3 districts and they hope to open more centres for cobblers and other persons engaged in preparing leather goods. కాబట్టి, స్కైవాన్షియల్ కార్పొరేషన్‌వారు పోయిన సంవత్సరమే 55 లక్షలదాకా సంపాదించారు. గత సంవత్సరం కంటే, ఈ సంవత్సరం ఎక్కువ యూనిట్సుకు వారు సహాయం చేశారు. అందువలన, మన పారిశ్రామికాభివృద్ధి ఈ 1974 వ సంవత్సరంలో చాలా ప్రశంసనీయంగా వున్నదని చెప్పడానికి నేను వెనుదీయడం లేదు. అయితే, ఇది అందరి సహకారంవలన సాధ్యమైనది. బ్యాంకులు,

12-30 p.m.

డిపార్ట్‌మెంట్ ఆఫీసర్సు— అందరూ చాలా బాగా— గతంలో ఏ రకంగా పని చేశారో నేను చెప్పలేమగాని— ఇప్పుడు చాలా బాగా పనిచేస్తున్నారు. ఇంతకుముందు రివల్లిక్ ఫోర్జ్, హైదరాబాద్ కెమికల్ ఫెర్టిలైజర్సు లాభం సంపాదించలేదు. 1973 నుంచి ఎక్కువ లాభాలు సంపాదిస్తున్నాయి. ఆల్ పబ్లిక్ అండర్‌టేకింగ్స్. In our State are functioning very well. That is a clear indication that our officers are working very well.

ఇంక, ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సు వుండకూడదు, టెక్నికల్‌మన్ వుండాలి అంటున్నారు. ఎక్కడ ఎవరు సూటబుల్‌గా వుంటారో వారిని చూసి వేస్తున్నాం. ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సుకు ఎక్కువ ప్రాముఖ్యత యివ్వడం లేదు. We are giving in the interests of the promotion of the industries in the State. అయిదారు పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సు లేరు. రివల్లిక్ ఫోర్జ్ - ఆనందరావు— హి ఈజ్ ఎ పోలీస్ ఆఫీసర్. అది మొదలు పెట్టినప్పటినుంచి నష్టమేవచ్చింది. ఈ రెండు సంవత్సరాలూ ప్రాఫిట్ సంపాదించారు. ఇండో నిప్పన్ నాలుగు సంవత్సరాలూ ప్రాఫిట్ సంపాదించారు. ఈ సంవత్సరం ఎక్కువ సంపాదిస్తున్నారు. కాబట్టి, నాన్— ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సు లేరని చెప్పడానికి వీల్లేదు. ఎక్కడ ఎవరు పని బాగాచేస్తారో వారిని అక్కడ వేయడం జరుగుతున్నదిగాని, అన్నిచోట్లా ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సును పెట్టాలని లేదు. ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సును— ఈ ప్రొఫెషనల్ మేనేజిమెంటుకు తయారయ్యేవారిని— వారి అనుభవాన్ని మనం వుపయోగించుకోవలసి ఉంటుంది. వారికి అన్ని రంగాలలోను అనుభవం వుంది. ఇండస్ట్రీస్ రంగంలో కూడా అనుభవం వుంది. అటువంటప్పుడు వారి అనుభవాన్ని వుపయోగించుకోవడంతో పొరపాటేమిలేదని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు యింకా చాలా నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. అవన్నీ నేను దృష్టిలో పుంచుకొని వీలయినంతవరకు అమలుజరపడానికి నా శాయశక్తులా కృషి చేస్తున్నాను.

ఇంక, స్టీల్ ప్లాంట్ విషయమున్నది. మేము ఈ విషయమై మరుగు పరుస్తున్నామని చెప్పారు. నేను ఒక్కటికూడా మరుగుపరచలేదు. కేంద్రంనుంచి మాకు ఏమి వ్రాశారో అది మేము చెప్పేమేతప్ప మేము ఒక్కటి కూడా మరుగుపరచలేదు. నేను స్టీల్ మినిస్టరుగారికి ఉత్తరం వ్రాశాను. చీఫ్ మినిస్టరుగారు కూడా వ్రాశారు. చీఫ్ మినిస్టరు గారు ప్రైమినిస్టర్ గారికి కూడా ఉత్తరాలు వ్రాశారు. Vizag steel plant is the most important Steel Plant in the country because it has to see port facility. No other Steel unit has hat facility. There is that export potential for the Vizag Steel Factory. You also know that. తీవ్రమైన ఉద్యమం జరిగింది. ప్రాణ హాని, ఆస్థి నష్టం జరిగింది. కాబట్టి— Foundation stone has been laid by the Prime Minister of India.

శ్రీ పి. సన్యాసిరావు :—స్టీల్ ప్లాంట్ విషయంలో ఒక రిక్వెస్ట్. అక్కడ ఎ.ఎం.సి. వారు. ఆ రంగు అంతా ఊడిపోయి, పనికిరాకుండాపోతున్నది. కనీసం రంగు వేయించండి.

(నవ్వులు)

శ్రీ జె. వెంగళరావు :—సన్యాసిరావుగారి కోరిక ఏమిటి? అసలు అది రాకూడదా? ఆది రాకుండాపోవాలని, మీరు గవర్నమెంటుకు ఎగెనెస్ట్‌గా మాట్లాడుతూ వుండాలనా?

శ్రీ పి. సన్యాసిరావు :—అది మీ ఉద్దేశమా?

శ్రీ పి. బసిరెడ్డి :—దీనిని గురించి నేను, ముఖ్యమంత్రిగారు కూడా డిల్లీకి పోయి గట్టిగా ప్రయత్నం చేయాలని తీర్మానం చేసుకున్నాం. ఇందులో వారు చెప్పింది ఏమిటంటే – ఇప్పుడు సభ్యులకు అంతా తెలుసు– ఇప్పుడు వారికి కూడా ఆర్థికంగా ఇబ్బందులు వున్నాయి. వారు కూడా ఫుడ్ ఇంపోర్ట్ చేయాలి. దేశానికి అది అవసరం. మనం కాదనడానికి వీల్లేదు. అగ్రికల్చర్ ప్రొడక్షన్‌కు ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చారు. ఆది విప్లవాదమైన విషయం. తరువాత, మనకు అగ్రికల్చర్ ప్రొడక్షన్ కావాలన్నా, లేక పారిశ్రామిక అభివృద్ధి జరగాలన్నా పవర్ కావాలి. దానికికూడా ప్రాముఖ్యత ఇచ్చారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కావాలని వారికి కూడా ఆదుర్దావుంది, కాని డబ్బు వసతులు తక్కువ అయినందువల్ల కొంత వారు డబ్బు కేటాయించడం తక్కువగా జరిగించి తప్ప వారికి దీనిని వదులుకొనే ఉద్దేశం లేదని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి :—ముఖ్యమంత్రిగారు, మీరు వెడితే ఇందిరా గాంధిగారి వద్ద మాట్లాడాలంటే మీకు మొగమాటం వుంటుంది...

శ్రీ జె. వెంగళరావు: —మిమ్మల్ని కూడా తీసికెళ్లమంటారా?

శ్రీ పి. బసిరెడ్డి :—మీరు ప్రవేశపెట్టిన తీర్మానం వుంది.

శ్రీ యం. నాగిరెడ్డి :—మేమూ వస్తాం.

శ్రీ జె. వెంగళరావు :—మీరు వస్తారో, సన్యాసిరావుగారు వస్తారో తేల్చుకోండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నేనూ వస్తాను...అధ్యక్షా, నేనూ వస్తాను అంటే ముఖ్యమంత్రిగారు దణ్ణం పెట్టుకున్నారు.

శ్రీ పి. బసిరెడ్డి :—మీరు ప్రవేశపెట్టిన తీర్మానంకూడా ఒప్పుకున్నాం. కౌన్సిల్‌లో కూడా తీర్మానం వుంది. మీరూ, ఎం. ఎల్. సిస్ కూడా కావాలంటే రండి, మాకు

మొగమాటమేమీలేదు. అక్కడ ప్రైంమినిస్టర్‌గారివద్దనే మొగమాటం లేకుండా చెబుతాం. 12-40 p.m.
సీ పోర్టుకూడా ఉన్నది. దీని పూర్వచరిత్ర, దీని ఉపయోగాంగురించీ ఎన్ని చెప్పారో అన్నీ చెబుతాము, మొగమాటం లేదు. రావుగారూ, ఈశ్వరీబాయిగారూ కూడా వస్తే రావచ్చు. తరువాత, చంద్రజిత్ యాదవ్‌గారు ప్రత్యుత్తరంకూడా ఇస్తారు. స్టీల్ ప్లాంటు ఆఫీసును విశాఖపట్టణానికి మారుస్తామని చెప్పారు. కమ్యూనిస్టుసభ్యులు పార్లమెంటులో ప్రశ్నవేస్తే మార్చి మధ్యలో ఆఫీసు షిఫ్ట్ చేస్తామని, ఫీజిబిలిటీ రిపోర్టును త్వరలోనే ఆర్డర్సు ప్లేస్ చేస్తామనీ చెప్పారు వారు. గౌరవ సభ్యులు యింకా ఎనేక సూచనలు చేశారు. ఈ సూచనలన్నిటినీ దృష్టిలో పెట్టుకొని రాయిస్టులా కృషిచేస్తామని చెబుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: లేడీస్‌గురించి చెప్పానుకదా.

శ్రీ పి. బసిరెడ్డి: లేడీస్ మగవారికంటే ఎక్కువ శ్రద్ధతో పనిచేస్తారని నా వ్యక్తిగతాభిప్రాయం. కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ అండర్ టేకింగ్సులో స్త్రీలను నియమించాలని నిన్ననో, ఈనాడో పేపర్లలోకూడా వచ్చింది. హైదరాబాదు జంట నగరాలలో 27 సెంటర్సు వున్నాయి, నేను 6-7 సెంటర్సు చూచివచ్చాను. వారు చేసే పని చూస్తే నాకు చాలా సంతోషంగా వున్నది.

శ్రీమతి టి. శాంతాబాయి (గగన్‌మహల్): పని చేయడంలో మేము లీసిపోమని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. బసిరెడ్డి: శాంతాబాయిగారు స్త్రీల పరిశ్రమలు పెట్టాలన్నారు నేను డైరెక్టరుగారితో చెప్పాను. త్వరలోనే ఎక్కడెక్కడ ఏ పరిశ్రమలు పెట్టాలో చూచి సర్వవిధాలా ప్రయత్నం చేస్తాము. ఇందులో అనుమానం లేదు.

శ్రీమతి టి. శాంతాబాయి: స్త్రీల పరిశ్రమల విషయంలో మంత్రిగారే స్వయంగా చూడాలి, వారికి వదలవద్దని చెబుతున్నాను.

శ్రీ పి. బసిరెడ్డి: తప్పకుండా పెడతాము. ధరలుకూడా పెరిగిపోయాయి. పేద కుటుంబాలలోని ఆడవారికి ఉపాధి కల్పిస్తే తప్ప వారికి జీవనోపాధికే కష్టంగా ఉంది. అది కూడా ఒక ప్రధానమైన కారణం. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొని స్త్రీలకు ఉపాధి కల్పించడానికి శక్తివంచన లేకుండా ప్రభుత్వం కృషిచేస్తుంది. గౌరవ సభ్యులు నిర్మాణాత్మకమైన సూచనలు చేసినందుకు వారిని మరొకసారి అభినందిస్తూ, నా సమాధానాన్ని వారు ఆమోదించి, వారి కట్‌మోషన్సు విత్‌డ్రా చేసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, మంత్రిగారు కాకినాడ ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీ గురించి తప్పక ఆలోచిస్తాము అంటున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మన

కంట్రిబ్యూషనుగా యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమి రెడి చేశారు? దీనికి సామర్లకోట కెనాలు చెరువు చేయాలి. మైవరు పోర్టు డెవలప్‌మెంటు క్రింద రాష్ట్ర ప్రభుత్వమే చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అంటుంది, యిది మైనరు పోర్టు కాదని మన ప్రభుత్వం అంటుంది. ఇది తేలితే తప్ప పోర్టు వచ్చే అవకాశంలేదు తరువాత, నిన్న మన ముఖ్యమంత్రిగారే ఒక మీటింగు ప్రిసైడు చేసినప్పుడు వారి ఎదుటనే ఒక ఎంట్రప్రెనర్ ఈ యిండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను వారు తాము యిచ్చిన ప్రపోజయిమీద 18 నెలపాటు విసిగించారని యినాగురేషను సందర్భంలో కంప్లయింటు చేయడంజరిగింది కదా. ఓకే కాకుండా చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ పి. బసిరెడ్డి: నేను ఆ మీటింగులోనే చెప్పడం జరిగింది. అటువంటి ఫిర్యాదులు చేయడంకూడా తప్పసరం. నా నోటీసుకువస్తే చర్య తీసుకోవాలనే దృష్టితోనే నేను చెప్పాను. వారు చెప్పినది గతములో జరిగినట్లుంటుంది. ఇప్పుడు మన ఆఫీసరుల వైఖరి కూడా చాలా మారిందని మనవి చేస్తున్నాను. అది ఎప్పటో పూర్వం జరిగిన వ్యవహారం.

కాకినాడ ఫర్టిలైజరు ఫ్యాక్టరీగురించి రాష్ట్ర ప్రభుత్వం ఫండు సర్వే చేయడం జరిగింది. రెవ్యూ కమిటీ కూడ ఏర్పాటు చేశాము. పబ్లిక్ హెల్తు వారు నీటిపరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చింది. వారికి కావలసిన ఫండు ఎక్వయిర్ చేయడానికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను వున్నది.

వల్లగొండలోకూడా కాస్టర్ కాంప్లెక్సుకు స్థలం సేకరణ చేయడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషనువారు చేశారు. ఫర్టిలైజరు పరిశ్రమ మన రాష్ట్రానికి చాలా అవసరమైనటువంటిది. దానిని గురించి మేము అశ్రద్ధ చేస్తామని అనుకోడానికి ఏలాంటి అవకాశములేదు. శాయశక్తులా కృషిచేస్తాము.

శ్రీ సి. వి. కె. రావు: 76 వ సంవత్సరం ఆఖరుకైనా ఆ ప్రాజెక్టు అన్ని విధాలా పూర్తయేటట్లు చేస్తారా?

శ్రీ పి. బసిరెడ్డి: ఇది గొప్ప ప్రాజక్టు. మామూలుగా ఏ మేజరు ప్రాజెక్టు ప్రొడక్షనలోకి పోవాలన్నాకనీసం రెండుమూడేళ్లు పట్టుతుంది. షా వాలెస్ కంపెనివారు సత్వరంగానే చేస్తారు. పోర్టు డెవలప్‌మెంటు త్వరగా జరిగితే రెండు ఏళ్లలో మూడేళ్ల లోపలనే వారు చేయకలిగిన సామర్థ్యం గలవారు. వారికి డబ్బుకొరతకూడా లేదు. వారు గవర్నమెంటుకూడా కొంత పార్టిసిపేట్ చేయాలన్నారు. ఐ. డి. సి. తో పార్టిసిపేట్ చేస్తామని మేము చెప్పాము. గవర్నమెంటు ఫండు వున్నది కదా. దాని విలువ అయినా ఈ పరిశ్రమలోపెట్టి పార్టిసిపేట్ చేయాలని అన్నారు వారు. దానిని గురించి తప్పకుండా

ఆలోచిస్తాము, ఆవిధంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని చెప్పాను. దీనికి ఏమీ ఆటంకాలు ఉండవని నా ఆశ.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) : అక్కడ 30 వేల హెక్టారుల ఎకరాలలో ధనియాలు పండుతాయి. సిలోను వగైరా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఏదైనా రీసెర్చి చేసి అక్కడే ఇండస్ట్రీ పెట్టడానికి ఆలోచించి, చర్య తీసుకుంటారా ?

శ్రీ పి. బసిరెడ్డి : దానిని గురించి తప్పక ఆలోచిస్తాము. పరిశ్రమ ఏర్పాటు చేస్తాము.

శ్రీ ఎన్. నాగిరెడ్డి : అగ్నిగుండాల గురించి తమ ఉపన్యాసంలో కూడా చెప్పారు. 12-50 p.m.
రాగి సీసం గనులకు సంబంధించి 500 టన్నుల ప్లాంటు 100 టన్నులకు దిగింది. 100 టన్నులకే ప్రొడక్షనులోనికి రాబోతుంది. రాజస్థానులో ఖనిలో వేల టన్నుల ప్రాజెక్టు పెట్టారు. దాదాపు 8-9 వందల కోట్లు ఖర్చు చేసారు. మనకు పర్సంటేజి ఎక్కువ ఉంది. మెటీరియల్ ఎక్కువ ఉంది. ఐనా మనకు తగ్గించడం జరిగింది. హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ లో ఉత్తరాది వారి ప్రాబల్యం, పలుకుబడి ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ అక్కడ ఖర్చు చేసారు. హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ వారిపైనా కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకువచ్చి మనకు 500 టన్నులకు ప్లాంటు వచ్చేట్లు చూస్తారా ?

శ్రీ పి. బసిరెడ్డి : దీనిని గురించి ముఖ్య మంత్రి గారు ప్రాసారు. అక్కడకు పోయినప్పుడు ప్రశ్న తీసుకుంటాము. కేంద్ర ప్రభుత్వానికి మనపై సీత కన్ను లేదు. ఉదార భావంతోనే ఉంటున్నారు. ఐతే వారికి కూడా ఇబ్బందులు ఉన్నాయి. వాటిని మనం గ్రహించవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం రామగుండం ఫర్టిలైజరు ప్లాంటుకు 25 కోట్లు ఇచ్చారు. వారికి ఉన్న ఇబ్బందులను కూడా మనం కొంత దృష్టిలో పెట్టుకోడం అవసరం. ఆంధ్ర ప్రదేశ్ యెడల వారు ఉదారంగానే వ్యవహరిస్తున్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం : రీజనల్ ఇంబాలెన్సెస్ తొలగించడం ఒక ఆబ్జెక్టివ్‌గా చెప్పారు. కోస్తా ప్రాంతంలో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతంగా దేనిని కూడా ఎందుకు డిక్లేరు చేయలేదు ?

శ్రీ జె. వెంగళరావు : శ్రీకాకుళం కోస్తా ప్రాంతం క్రింద రాదా ?

శ్రీ ఎన్. వెంకటరత్నం : శ్రీకాకుళం తప్ప ఇంకేమీ లేవా ? వ్యవసాయకంగా అభివృద్ధి చెంది ఉండవచ్చును. పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలున్నాయి కదా.

శ్రీ పి. ఎసిరెడ్డి : కాకినాడలో వస్తున్నది కదా.

శ్రీ ఎన్. వెంకటరత్నం : వెనుకబడిన ప్రాంతం అని డిక్లేరు చేయడంవల్ల కాకినాడలో రాకుండా లేదు.

శ్రీ పి. బసిరెడ్డి : నెల్లూరు, ఒంగోలు జిల్లాలకు కూడా అన్యాయం జరిగిందని నేను ఎప్పటినుంచో అంటున్నాను. అవి కూడా వెనుకబడిన జిల్లాలే. కోస్తా జిల్లాలలో కూడా చెప్పుకోదగినవి వెనుకబడే ఉన్నాయి. మేము ఇంతకుముందు రెండు మూడుసార్లు ప్రపోజు చేసాము. అప్పుడు ఏడు పెరపాటు జిందంటే రాయలసీమకు రెండు జిల్లాల ఏరియా ఇచ్చి నాలుగు జిల్లాలకు లవ్వయించేట్లు చేసారు. తెలంగాణాలో నాలుగు జిల్లాల ఏరియా ఇచ్చి ఏడు జిల్లాలకు లవ్వయించేట్లు చేసారు. కోస్తా ప్రాంతంలో మొత్తం శ్రీకాకుళం జిల్లా ఇచ్చారు. ఫెడరేషన్ రూలు కాలంలో నెల్లూరు, ఒంగోలు జిల్లాలకు కూడా కొంచెం భాగం ఇవ్వాలంటే కంటిగ్యూటీ లేదని చేయలేదు. మేము ఈ సారి ప్లానింగ్ కమిషనుకు వ్రాసాం. దానిని తీసుకునేటప్పుడు మీ సలహాలు మేము కన్సిడర్ చేస్తామని వ్రాసారు. అప్‌లాండ్ ఏరియాలు అందులో చేర్చడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎన్. వెంకటరత్నం : ఎడ్వైజరీ రీజంలో కంటె బాగా చేస్తున్నారు. సంతోషం. ఇంకా కొన్ని విషయాలు కూడా మంత్రి గారు చెప్పారు.

శ్రీ జె. వెంగళరావు : వారి సంతోషానికి ధన్యవాదాలు. శ్రీకాకుళం కోస్తా ప్రాంతంలోనిదే కదా అని చెప్పాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం : వెనుకబడిన ప్రాంతాలున్నాయనే విషయం మంత్రి గారు ఒప్పుకున్నారు. పారిశ్రామికంగా వెనుకబడినట్లు ఎందుకు డిక్లేర్ చేయలేదు ? డిక్లేర్ చేస్తే వస్తుంది కదా.

శ్రీ పి. బసిరెడ్డి : రెండుసార్లు వ్రాసాం. మరల వచ్చినప్పుడు దృష్టిలో పెట్టుకుని ప్రయత్నం చేస్తాం అన్నారు.

శ్రీ ఎవి. వెంకటరత్నం : నెక్స్ట్ ఫైవ్ అంటే నెక్స్ట్ ప్లాన్ అనా ?

శ్రీ పి. బసిరెడ్డి : కాదు, త్వరలోనే చేస్తారు. ఈ రీజనల్ ఇంబాలెన్సెస్ పోగొట్టాలని ప్రభుత్వం చాలా పర్టిక్యులర్‌గా ఉంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం : మంత్రి గారు తమ సమాధానంలో చెప్పిఉండవలసింది.

శ్రీ పి. బసిరెడ్డి : రెండు సార్లు వ్రాసాం. మరల వెళ్లినప్పుడు స్వయంగా మాట్లాడుతాం. మన రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలన్నీ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తప్పక కృషి చేస్తుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: మన రాష్ట్రంలో కాయర్ చాలా దొరుకుతుంది. దానిని కేరళ వారు కొనుక్కుపోతున్నారు. వారు అక్కడ మాట్స్ మొదలైనవి తయారుచేసి మరల ఇక్కడకు పంపుతున్నారు. మన వారిని కొందరని అక్కడకు పంపి ఒట్టిపంటి పరిశ్రమను ఇక్కడే ఎందుకు ప్రారంభించకూడదు? మనకు లభిస్తున్న చాలా దొరుకుతాయి. వాటిని మద్రాసు వారు కొనుక్కుపోతారు. వాటిని ఎండబెట్టి బెర్లీ చేసి అమెరికా మొదలైన ఇతర దేశాలకు పంపుతున్నారు. ఇటువంటివి మనం చేస్తే కొంతవరకు నిరుద్యోగం తొలగించవచ్చును కదా.

శ్రీ పి. బసిరెడ్డి: గౌరవ సభ్యులు చేసిన సూచనలు రెండూ మంచివే. కాయర్ విషయమై ప్రభుత్వం అప్పుడే చర్య తీసుకున్నది. కోనసీమలో ఎక్కువగా కొబ్బరికాయలు దొరుకుతాయి. అక్కడ కొన్నిపరిశ్రమలు ఏర్పడుతున్నాయి. కేరళకు పోయి స్టడీ చేసి రావడానికి ఒక టీమును కేరళకు పంపుతున్నాం. గౌరవ సభ్యులు చెప్పిన ఒరటి పండ్లకు సంబంధించిన పరిశ్రమ కూడా డైరెక్టరుగారిలో మాట్లాడి చర్య తీసుకుంటాము.

కుమారి ఎమ్. కమలమ్మ (నర్సీపట్నం): వాడపల్లి సిమెంటు ఫ్యాక్టరీ విషయమై నేను అడిగాను. దానిని గురించి మంత్రి గారు జవాబు చెప్పలేదు. ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ హైదరాబాదు చుట్టుప్రక్కల మాత్రమే కాకుండా సీలేరు, డ్రైవర్ పురం, కరెంటు వసతి అంతగా అక్కరలేదని అన్నారు కనుక ఒట్టిపంటి వాటిని మొదలైన జిల్లాలలో ఏర్పాటు చేస్తారా? కాకినాడ ఫ్యాక్టరీలో రైతులను మేరు హోల్డర్లుగా తీసుకోవాలని అన్నాను. అది సాధ్యపడుతుందా? మీడియం, స్మాల్‌స్కేల్, పెద్ద తరహా పరిశ్రమల కార్పొరేషన్లకు చైర్మెన్లకు పూర్తి అధికారాలు ఇస్తారా? ఎక్కడ ఫ్యాక్టరీలలో చెరకు పండించే రైతులను మేరు హోల్డర్లుగా తీసుకుని మొలాసిస్ నుంచి వచ్చే పదార్థాన్ని షుగర్ కేన్ గ్రోయర్సుకు ఎరువుగా ఇవ్వడం శక్తి షుగర్ మిల్స్‌లో మేము చూచాము. అది ప్రభుత్వం వారు చేస్తారా?

శ్రీ పి. బసిరెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన సూచనలు పరిశీలించి చర్య తీసుకుంటాము. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ పెట్టాలంటే దానికి సరైన టెంపరేచర్ కావాలి. మన రాష్ట్రంలో హైదరాబాదు, విశాఖపట్నం, చిత్తూరు ఈ మూడు స్థలాలే అందుకు అనుగుణంగా ఉన్నట్లు అందుకు సంబంధించిన సాంకేతిక నిపుణులు చెప్పారు. వారు చెప్పింది పరిశీలించి అవసరమైన వనరులుంటే ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ పెట్టడానికి ప్రయత్నం చేస్తాం.

1-00 p.m.

శ్రీ వి. బి. తిరుమలయ్య: అధ్యక్షా, వికారాబాదు తాలూకాలో ఫ్యాక్టరీలు పెడుతామని మూడు సంవత్సరాలనుంచి అంటున్నారు కాని యింతవరకు ఏమీ పని జరగలేదు. అక్కడ నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ పి. బసిరెడ్డి : ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి మేనేజింగ్ డైరెక్టరుతో మాట్లాడి చర్య తీసుకుంటాను.

శ్రీ పి. నవ్యాసిరావు : జింకు స్మెల్టింగ్ ప్లాంటులోని ఉద్యోగాల విషయం చెప్పాము. దాని గురించిచెప్పలేదు. రీహ్యాబిలిటేషను చూపించేటప్పుడు సెంట్రలు గవర్నమెంటు తరపున 500 రూపాయలు 80 కుటుంబాలకు యివ్వలేదు. లయజాన్ ఆఫీసరును మంచివాడని పెట్టారు అక్కడ. ఆయనకు పని సంగతి వదిలిపెట్టండి పనికిరాని మనిషి, అతనిని తీసుకొని పోయి అక్కడ పెడితే కేవలం స్టెనోగ్రాఫరును పంపిస్తే పనులు ఎట్లా జరుగుతాయి ?

శ్రీ జె. వెంగళరావు : ఢిల్లీలో ఉన్నవారి విషయమా ?

శ్రీ పి. నవ్యాసిరావు : లయజాన్ ఆఫీసరు ఉండేది ఢిల్లీలోనే కదా.

శ్రీ ఎం. వాగిరెడ్డి : పి. ఎన్. శాస్త్రిగారిని ఢిల్లీలో లయజాన్ ఆఫీసరుగా వేశారు. ఎ. సి. బి. ఎంక్వయిరీలో ఉన్నవారిని ఎందుకూ పనికిరాని ఆయనను వేశారు. చీఫ్‌మినిస్టరు డి. ఓ. వ్రాస్తే దానిని స్టెనోకి యిచ్చారు. స్టెనోకి సెంట్రలు గవర్నమెంటులో ఎవరు వలుకుతారు. పరిశ్రమలు అభివృద్ధికావాలంటే మంచి లయజాన్ ఆఫీసరును వంపి కుంభకర్ణుని నిద్రనుంచి లేపి శ్రద్ధతీసుకునేటట్లు చూడాలి. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషను యిన్‌ఫ్రాస్ట్రక్చరున్న ప్రాజెక్టులను వెంటనే చేపట్టాలి. సైన్సు టెక్నోక్రాట్స్‌ను సరిగా వినియోగించుకోవాలి.

శ్రీ పి. బసిరెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను పరిశీలిస్తాం. ఢిల్లీ విషయం చెప్పారు. దాని గురించి తగిన చర్య తీసుకుంటాము. ఇంకొకరిని ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో యింతకుముందు డిప్యూటీ సెక్రటరీగా పనిచేసి రిటైరైన ఎన్. కె. రావుగారిని లయజాన్ ఆఫీసరుగా వేస్తున్నాం. జింకు స్మెల్టరింగ్‌లో ఒక మాసం క్రితం నేను విశాఖపట్టణం వెళ్ళినప్పుడు డిస్‌ప్లేస్డ్ పర్సన్సుమా చూద్దామని నిర్ణయం చేసుకున్నాను. ఆ మేనేజింగ్ డైరెక్టర్ను జిల్లా కలెక్టరును పిలిపించి వెంటనే పరిష్కారం కావడం సాయంత్రం లోపల పరిష్కారం అయి తృప్తిపడిపోయివారు డిస్‌ప్లేస్డ్ పర్సన్స్. అక్కడ సెలెక్షన్ కమిటీలో కలెక్టరుగారు కూడా ఉన్నారు. ఒక్క జింక్ స్మెల్టరింగ్ ప్లాంటులోనే కాదు. భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసెల్స్‌లో కూడా సెలెక్షను కమిటీలో కలెక్టరు ఉన్నారు.

శ్రీ పి. నవ్యాసిరావు : వక్కవాని పాలెం గ్రామంలోని 60 మంది కుటుంబాలకు వేరేచోట చూపించారు. కొంత రిహ్యాబిలిటేషన్ చూపించడం జరిగింది. 500 ఇస్తామన్నారు. యివ్వలేదు.

శ్రీ జె. వెంగళరావు : సన్యాసిరావుగారు స్టీలు ప్లాంటు కాకపోతే రాలేదంటారా ? వస్తే రిహ్యాబిలిటేషను సరిగా యివ్వరేదంటారా ?

శ్రీ పి. సన్యాసిరావు : పరిశ్రమలలో నష్టపోయిన కుటుంబాలకు పరిహారం యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది కదా.

శ్రీ జె. వెంగళరావు : ఇస్తున్నారు.

శ్రీ పి. సన్యాసిరావు : ఇవ్వలేదు.

శ్రీ జె. వెంగళరావు : ఇవ్వనివారికి ఇస్తారు. అడిగారు కనుక యిచ్చారనుకోకండి.

శ్రీ పి. సన్యాసిరావు : ఇస్తేచాలు. అడిగాము అనేది మాకు మిగిలేది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : ఇప్పటినుంచి అయినా ఇండస్ట్రీస్ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా రావాలి.

శ్రీ పి. బసిరెడ్డి : లోకల్ పీపుల్‌కి ప్రిఫరెన్సు యిస్తున్నాం. జాయింట్ వెంచర్సులో కో-ఎంటర్‌ప్రెన్యూర్స్ సెలెక్టు చేస్తున్నాం. కొన్నింటికి స్థానికంగా ఎవరూ దొరకకపోతేనే బాహ్యప్రదేశానికి అవకాశం వస్తుంది. స్థానికులకు ప్రిఫరెన్సు యిస్తున్నాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : ఆంధ్రప్రదేశ్‌లో డబ్బు లేదంటున్నారు. అండర్ గ్రౌండులో ఉన్నది బయటికి రప్పించాలంటే పేల్చుకొక్కు ఇవ్వకుండా ఏ పొడానేమెంటు చేయమని హామీ యిస్తే బహుశా బయటికి వస్తారేమో ?

శ్రీ జె. వెంగళరావు : మనచేతిలో ఉందా హామీ యిచ్చే అధికారం ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నిర్మాణాత్మకమైన సలహాలు యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాయల్టీ చాలా తక్కువగా వస్తున్నదని శలవిచ్చారు రామచంద్రారెడ్డిగారు. 74–75 లో రు 1,75,00,000 లు మాత్రమే రాయల్టీ వచ్చింది 75–76 లో రెండున్నర కోట్ల రూపాయలు రాయల్టీ వస్తుందని ఆశిస్తున్నాము. దానిని ఎక్కువ చేయడానికి పర్మిట్ సిస్టం యింప్లిమెంట్ చేయబోతున్నాం. గనుల దగ్గరనే రాయల్టీ పే చేసిన తరువాతనే సరుకు తీసుకునిపోయే పద్ధతి పెట్టడంవల్ల రాయల్టీ ఎక్కువవచ్చే అవకాశం ఉంది. లైసెన్సు యివ్వడంలో లీజెస్ రిన్యూవల్ విషయంలో జాప్యం జరుగుతున్నదని రివిన్యూ డిపార్టుమెంటుకి అప్పగించవలసిందని రామచంద్రారెడ్డిగారు శలవివ్వడం జరిగింది.

1-10 p. m. కలెక్టరు దగ్గరమండి తీసివేసి అసిస్టెంటు డైరెక్టరును పి. ఏ. టు కలెక్టరుగా నిలు పించి వారికి ఈ అధికారాలను అప్పగించాంనేది ఆలోచనలో వున్నది. కమలమ్మ గారు, రామచంద్రారెడ్డిగారు, ఫలేమున్నీసాబేగమ్‌గారు సిమెంట్ ఫ్యాక్టరీలగురించి చెప్పడం జరిగింది. వాడపల్లిలోను, పిడుగురాళ్ళలోను రెండు ఫ్యాక్టరీలను పెట్టే అవకాశము వుండని చెప్పారు. వాస్తవమే. ఈ రెండుచోట్ల లైమ్‌స్టోన్ కావలసినంత దొరుకు తున్నది. పారిశ్రామిక వేత్తలు వచ్చినపుడు ప్రోత్సహించడానికి, లీజ్‌కి యివ్వడానికి సిద్ధముగా వున్నాము. మైనింగ్ కార్పొరేషనుకు 48.88 లక్షలు నష్టము వచ్చినదని ఫైనాన్సియర్‌గారు చెప్పారు. 74-75 నుంచి ఈ నష్టము తగ్గిపోతున్నది. 1974-75 లో 5 లక్షలు లాభము వచ్చినది. 1975-76 లో 26 లక్షలకుపైగా లాభము వచ్చే అవకాశాలున్నాయి. ఇకముందు నష్టము తగ్గి లాభాలలో నడుస్తుందని మనవి చేస్తున్నాను. చాగరేగారిని నిరుత్సాహపరచినట్లు చెప్పారు. వారిని ఆహ్వానిస్తున్నాము. వారిలో మాట్లాడి కలిసి పనిచేయడానికి సిద్ధముగా వున్నామని మనవి చేస్తున్నాను. మోమిడి పిలికా గురించి చెప్పారు. వారు ఎంత కోరినా ప్రభుత్వము వారికి ఎంత అవసరము అనుకొంటుందో అంతవరకే యిస్తుంది. మైకా మైన్స్ ఓనర్స్‌కి ప్రోత్సాహం కావాలని అడిగారు. ఇస్తున్నాము. ఇంకా సూచనలు యిస్తే రప్పకుండా చేస్తాము. మాంగనీసు ఎక్స్‌పోర్ట్ ప్రైవేటు వారికి యివ్వాలని ఫలేమున్నీసా బేగం గారు అన్నారు. అది కేంద్రప్రభుత్వానికి సంబందించినది. మిగతా రాష్ట్రములలో ఎట్లా వుందో పరిశీలించి తగు చర్య తీసుకొంటాము. సర్వే చేయించాలని లడిగారు. రప్పకుండా సర్వే చేయిస్తాను. రామచంద్రారావుగారు మెదక్‌లో స్పాట్స్ వున్నాయని చెప్పారు. నాకు కూడ చూపించారు నేను వెళ్ళినపుడు, వెంటనే జియోలాజిస్ట్‌ని పంపించాము. ఇంకా సర్వే చేయిస్తామని మనవి చేస్తున్నాను. బసవ్వగారు భద్రంపల్లిలో గోల్డ్ దొరుకుతున్నది. సర్వే చేయించాలని అన్నారు. వారు ప్రశ్న అడిగిన సందర్భములో భారత గోల్డ్ మైన్స్ వారికి ప్రాశామని చెప్పడము జరిగింది. క్వారీస్‌లో పని చేసేవారికి కాళ్ళకు ఖూట్లు, జోడు కంపల్సరిగా కావాలనడము న్యాయము కాదు. ఇన్‌సిస్ట్ చేయవద్దు అన్నారు. భారత ప్రభుత్వము పెట్టిన నిబంధనల ప్రకారము జరుగుతున్నది. కష్టముగా వున్నట్లయితే దానిని తొలగించడానికి ప్రయత్నము చేస్తాము. ఈ సందర్భములో సన్యాసిరావుగారు యిచ్చిన కట్ మోషన్‌ని విత్‌డ్రా చేసుకొంటారని అనుకొంటున్నాను, మైనింగ్ కార్పొరేషను బాయింటు వెంచరు రాక్ ఫాస్ఫేటుకు చేయడం జరిగింది. గ్రాఫైట్, వెటీరైన్ ఆఫ్ యూ ప్రెస్టాస్‌కు చేయడము జరుగుతుంది. ఇకముందు ఖనిజాల అభివృద్ధి గురించి ఎక్కువ శ్రద్ధ వహిస్తామని చెబుతూ గౌరవ సభ్యులు తమ కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఏకగ్రీవముగా డిమాండును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి:— ఆధ్యక్షా, మైనింగ్ లీజెస్ విషయములో సింప్లిఫై చేస్తామని అన్నారు. సంతోషము. డ్యూయల్‌గా వుంది. ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటు

పెట్టారు. ఇటు కలెక్టరు చుట్టూ తిరుగుతున్నారు. ఒక డిపార్ట్‌మెంటు క్రింద పెట్టి దగ్గరలో డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో వుండేవిధంగా చేయాలి. దీనిపరోజరుగుతున్న అక్రమాలు పోయిన బడ్జెటు సమావేశ కాలములో చెప్పాను. కాని ఏమీ చేయలేదు. బెజవాడలో చుండూరు వెంకటరెడ్డిగారికి మార్బుల్ క్వారీస్ 15 ఎకరాలనుంచి 100 ఎకరాల చిల్లర యిచ్చారు, ఆయన పని చేయరు. ప్రభుత్వానికి రాయల్టీ కట్టరు. ఎవరైనా పోతే 10 లక్షల రూపాయలిస్తే యిస్తాను అంటారు. ఎందుకు ఇట్లా చేస్తున్నారు? తాండూరులో నవాండిస్‌కి 1211 ఎకరాలు లీజుకు ఇచ్చారు. వలంచంద్ తాండూరు సిమెంటు కంపెనీకి 1026 ఎకరాలు, మెస్సర్స్ సిమెంటు కార్పొరేషను ఆఫ్ ఇండియాకు 630 ఎకరాలు చిల్లర యిచ్చారు. తాండూరు నవాండిస్‌కి సైన చెప్పినవారికే 629 ఎకరాల చిల్లర యిచ్చారు. ఫార్మాలిటిస్ ఏమి అబ్జర్వ్ చేయకుండా 1000, 1500 ఎకరాలు నామినల్ లీజుమీద అంటే ఒక రూపాయి లీజుకు యిచ్చారు. వారు సిండికేటు పెట్టారు. అమెరికన్ ఇంపిరియల్ లిజమ్‌లో వుంది ఈ సిండికేట్ వ్యవహారము. ఇంగ్లండులో కూడ లేదు. సిండికేటు అవి చెప్పి వేల ఎకరాలు వారి చేతులలో పెట్టుకొన్నారు. ఒక రాయి తీసుకుపోవాలంటే సిండికేటు ఆమోదము వుండాలి. పునఃపరిశీలించి ఫార్మలిటీ అబ్జర్వ్ చేశారా అనేది చూశారా? ఎవరికి 25 ఎకరాలకంటె ఎక్కువ లీజుకు ఇవ్వకూడదు. ఎంతమందికి ఈ క్వారీస్ లీజుకు వచ్చే విధంగాను, డెవలప్ అయ్యే విధంగాను చూస్తారా? ఇంటరవరు పుచ్చు లీజులు రద్దుచేస్తారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి: మొదటే మనవి చేశాను. ఎవరికి ఎంత అవసరమో అంతే యివ్వడానికి ప్రయత్నము చేస్తాము. అక్రమాలు వున్నట్లయితే పరిశీలించి తగు చర్య తీసుకొంటాము.

శ్రీ యం. నాగిరెడ్డి: పేర్లు, ఏకరేజి అంతా చెప్పాను.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి: వారు చెప్పిన సంస్థలను పరిశీలించి, అవసరమా లేదా అనేది పరిశీలించి చర్య తీసుకొంటాము.

శ్రీ కె. వి. కేశవులు:— అధ్యక్షా, ఇది ఇండస్ట్రీస్‌లో ఎంటర్ అయింది. అడ్మినిస్ట్రేషన్ కో ఆపరేటివ్ డిపార్ట్‌మెంటులో అంతర్భాగము. నేను షెడ్యూల్డ్ కాస్టు వున్నాను. దీనికి కొత్త రూపురేఖలు యివ్వాలని, కొత్త పద్ధతిలో నడిపించాలని, సెపరేట్ డిపార్ట్‌మెంటుగా చేయాలని, మరికొన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. ఇదివరకు వున్నట్లుగా కాకుండా 85 లక్షల మంది దీనిపైన ఆధారపడిన వారు వున్నారు. 40 లక్షల మంది కాటన్ వీవర్స్, 30 లక్షల మంది గొల్ల, కుర్మవారు, 5 లక్షలమంది సిల్క్ వీవర్స్ వున్నారు. వీరందరికి ఉపాధికల్గించే విధంగాను దీనిలో పనిచేస్తున్నవారికి వేజెస్ వచ్చే విధంగాను, కన్‌స్యూమర్‌కి చౌకగా బట్ట

దొరికే విధంగాను, ఫారిన్ ఎక్స్‌చేంజి ఎరన్ చేసే విధంగాను ఈ శాఖను నిర్వహించాలని ప్రభుత్వము నిర్ణయము తీసుకొన్నది. మనకు 6 లక్షల లూమ్స్ వున్నాయి. దానిలో దాదాపు 50 నుంచి 80 వేల వరకు లూమ్స్‌లో పని జరుగుతున్నది. మిగతావారికి పని కల్పించే బాధ్యత ప్రభుత్వముమీద వున్నది. 6 లక్షల లూమ్స్‌లో 6 లక్షల బేల్స్ కావాలి యారన్ కావాలి. మన రాష్ట్రంలో 1 లక్ష 50 వేల బేల్స్ ప్రొడ్యూస్ చేస్తున్నాము. నాలుగున్నర లక్షల బేల్స్‌ని ప్రొడ్యూస్ చేసుకోవలసిన అవసరము వుంది. ఈ సంవత్సరము 21 స్పిన్నింగ్ మిల్స్ కోసము రికమెండ్ చేశాము. 5 స్పిన్నింగ్ మిల్స్‌కి లైసెన్సు దొరికినది. స్పిన్నింగ్ మిల్ వచ్చిన 5 సంవత్సరాల వరకు ప్రొడక్షన్‌లోకి పోయేదానికి అవకాశం వుండదు. డి సెంట్రలైజేషన్ ఆఫ్ స్పిన్నింగ్ మిల్స్ ముద్రామీద మాదిరి 500 నుంచి 1500 స్పిండిల్స్‌కి ఎక్కడైన వీవర్స్ వుంటే అక్కడ పెట్టాలని ప్రభుత్వము తలపెడుతున్నది. ఊలు విషయములో మనము చాల జాగ్రత్త చేసుకొంటూ వస్తున్నాము. మన దగ్గర వున్న ఊలులో సగము వరకు మైసూరు వారు కొంటున్నారు. దానివి అరికట్టడము జరిగింది. ఊలు ప్రొక్యూర్ మెంటు మన రాష్ట్ర ప్రభుత్వ తరపునుంచి చేస్తున్నాము. వచ్చే మార్చి లోపల స్పిన్నింగ్ మిల్ మహబూబ్‌నగర్‌లో పెట్టడానికి ఏర్పాటు జరిగింది. వచ్చే మార్చి లోపల ప్రొడక్షనులోకి వస్తుంది. రా మెటీరియల్‌ని పొలెండునుంచి ఇంపోర్ట్ చేస్తుంది. పిల్క్, ఊలు, కాటన్ మూడింటిని సమానముగా చూడకపోతే అందరికి సమానముగా వని కల్పించడము సాధ్యము కాదు. సిరికల్చర్, మల్బరి గ్రోత్ 3,000 కరాలకు మించి లేదు. దీనిని 16,000 ఎకరాలలో పెంచాలని, టస్సర్ కల్టివేషనును 600 నుంచి 1200 ఎకరాలకు పెంచాలని ఆలోచన వుంది. ఇదివరకు 6 లక్షల కిలోల కకూన్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. బయట రాష్ట్రాలలో అమ్ముతున్నాము. ఈ నెల మరియు మన రాష్ట్రములో తయారైన కకూన్స్ బయటకు పంపడానికి అవసరము లేకుండా ఇక్కడే రీలింగ్ మెషిన్స్ పెట్టి యారన్ తయారుచేసి పిల్క్ పరిశ్రమలోనివారికి, చేనేత వస్త్రాలు నేస్తున్నవారికి వస్త్రాలు చేయడానికి ప్రయత్నము జరుగుతున్నది.

1 20 p. m. వచ్చే సంవత్సరములో కనీసం 50 రీలింగు మిషన్లు మరొక 5 వేల ఎకరాల భూమిని మల్బరి కల్టివేషన్ క్రింద తీసుకరావాలని ప్రయత్నం జరుగుతున్నది. ఊలుకు సంబంధించి మహబూబ్‌నగరముతోపాటు మరొక 5 జిల్లాలు వున్నవి. కరీంనగరం, వరంగల్, నైజరాబాదు, కర్నూలు, అనంతపురం, యీ 5 జిల్లాలలో యిండిజినస్ స్పిన్నింగ్ మిల్స్ పెట్టించాలని యార్న్ తీయాలని ఆ వచ్చినటువంటి యార్న్‌ను యీ ప్రాంతములో వున్న చేనేత ఆధారపడే చేమగ్గాలవారికి యివ్వాలని కాంపోజిట్ మిల్స్ ఎంకరేజ్ చేయకూడదని ప్రభుత్వం అవలంబిస్తున్నది. 4 లక్షల మందికి పైగా వీవర్సు వున్నారు. వీళ్లలో [illegible] రెండున్నర లక్షలమంది కో ఆపరేటివ్ సొసైటీలలో వుండి ఉత్పత్తి చేస్తున్నారు. మిగిలిన వారిని కల్పించే పరిస్థితి లేదు. 4 లక్షల మందికి

కల్పించాలంటే తగినటువంటి విధానము అవలంబించవలసి వుంది. అందుచేత ప్రొడక్షన్ సెంటర్సు ఏర్పాటు చేయించి డైరెక్టుగా యార్న్ తయారు చేయించి వారిచేత బట్ట తయారు చేయించి అమ్మించాలనే పథకము తీసుకున్నాము. దానికి భారత ప్రభుత్వానికి వివరి చేశాము ఏమంటే ఆహార ధాన్యాలలో షుగరులో ఎలాగైతే లెవీ తీసుకుంటున్నారో – 30 పర్సంటేజి ఆఫ్ ది పేపరు ప్రొడక్షన్ కేంద్ర ప్రభుత్వం క్లాత్ బుక్స్‌కొరకు కాస్ట్ ప్రొడక్షన్‌కంటె తక్కువ ధరకు లెవిగా తీసుకొని అదనంగా ఏర్పాట్లు చేస్తున్నది – అదే ప్రకారముగా యిన్ని కోట్లమంది వీవర్సు వుంటే వారికి కావలసిన యార్న్ లెని రూపములో ఎందుకు తీసుకోకూడదనే విర్ణయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం యినిషియేటివ్ తీసుకుంది. దక్షిణ రాష్ట్రాల మంత్రులు అదే స్థాయిలో ఒప్పుకోవడం జరిగింది. ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాం ప్రొడక్షన్ కాస్ట్‌మీద 50 పర్సంటు ఆఫ్ ది ప్రొడ్యూస్డ్ హ్యాండ్లూమ్స్‌కు యివ్వాలి. యిచ్చినటువంటిదానితో మేము ప్రొడ్యూస్ చేసి మీకు యిస్తామని భారత ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. 10, 15 రోజులలో ప్రైమినిస్టరు గారితో నలుగురు మంత్రులు కలుస్తారని మనవి చేస్తున్నాము. పోతే భారత ప్రభుత్వమువారు కంట్రోల్డ్ క్లాత్ తయారు చేయిస్తున్నారు. దేశములో వుత్పత్తి అవుతున్న మొత్తం వస్త్రములో 30 శాతం కంట్రోల్డ్ క్లాత్, దానిని తక్కువ ధరకు పేదవారికి అందజేయాలని పథకం ప్రభుత్వం వద్ద వున్నది. దానిని సబ్ స్టాండర్డుగా తయారు చేస్తున్నారు. మిల్లులవారికి దీని మీద ఇష్టంలేదు. అటువంటి క్లాత్ వారు తయారు చేయకుండా ఆ యార్న్ మాకు ఇస్తే మేము తయారు చేసి ఇస్తామని భారత ప్రభుత్వానికి చెప్పాము. అది వారి పరిశీలనలో వుంది. ఇక పోతే కో ఆపరేటివ్ రంగములో వీవర్సుకు రుణసౌకర్యాలు దొరకడం లేదు. అందుకని ప్రత్యేకంగా వీరికి కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఏర్పాటు చేయాలనే మాట చెప్పాము. ఇన్ని చేసినా పేద వీవరుకు ఏమి దొరుకుతుందనే సమస్య వున్నది. రెండు మేల రూపాయల ఖరీదు చేసే గద్వాల చీర తయారు చేసినప్పటికి వీవరుకు వంద వంద యాభై కంటే ఎక్కువ గిట్టుబాటు కావడం లేదు. అందుకని ప్రతి వీవరుకు రెండువందల కంటే తక్కువ దొరకకుండా మినిమం వేజెస్ లెజిస్లేషన్ తీసుకరావడం జరుగుతుంది. కాగా ప్రభుత్వమువారి ఆదేశానికి ఎదురు చూడవలసిన అవసరము లేకుండా మా కంట్రోలులో వున్నటువంటి కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్లులో నుండి కనీసం నలభై శాతం యార్న్ డైరక్టుగా వీవర్సుకు యిచ్చి వారిచేత ఎక్స్‌పోర్టు వెరైటీస్ ప్రొడ్యూస్ చేయించి ఎక్స్‌పోర్టు చేయించాలనే నిర్ణయం మొన్న తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాము. వచ్చే సంవత్సరము ప్రభుత్వం చాలా కట్టుదిట్టమైన కార్యక్రమం తీసుకుంటుంది. వీవరు అనే మాటకు కేవలం కాటన్ వీవరు అనే అర్థమం చెప్పుకోవలసిన అవసరం లేకుండా వూల్ వీవర్స్, కాటన్ వీవర్సు, సిల్క్ వీవర్స్ మొత్తం అందరిని వీవర్స్ క్రిందకు తీసుకువచ్చి కోఆపరేటివ్ రంగములో వున్నవారికి బయట వున్నవారికి [illegible] కల్పించాలి. అందరికి కూడా వేతనిండా పని యివ్వాలి. మని దొరికిన [illegible]

